

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నూరుశాతం పెన్షన్లు పంపిణీ పూర్తి



**నెల్లూరు అర్బన్, నవంబర్ 1, ప్రభాతవార్త** జిల్లాలో నూరు శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సచివాలయ సిబ్బందికి సూచించారు. శుక్రవారం నగర పాలక సంస్థ పరిధిలోని 36వ డివిజనల్ బట్వాడ్ పాలెంలో జిల్లా కలెక్టర్ వృద్ధులకు, వితంతువులకు, పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉదయం 9 గంటలకు 60 శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సాయంత్రానికి నూరుశాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. జిల్లా కలెక్టర్ పెన్షన్ల దారులను ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్లు ఏ విధంగా ఉపయోగించుకుంటున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములు త్యాగమే ఆంధ్రరాష్ట్రం



**నెల్లూరు,నవంబర్ 1,ప్రభాతవార్త- వైద్యం** అమర జీవి శ్రీ పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణ త్యాగ ఫలితమే మన ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు దోహదం చేసిందని రాష్ట్ర పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ వివరించారు. శుక్రవారం నగరంలోని ఆత్మకూరుబస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి నారాయణ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు కు ఘన నివాళి అర్పించిన : మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, నవంబర్1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆత్మకూరు బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి నగర మేయర్ స్రవంతిజయవర్ధన్ పూలమాల వేసి శుక్రవారం ఘనంగా నివాళి అర్పించా రు. ఈ సందర్భంగా మే యర్ మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర ప్రజలకు ఆరాద్యులు తెలుగు ప్రజల కోసం,ఆంధ్ర రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన వారు అమరజీవి పొట్టి శ్రీరాములు అని తెలియజేశారు.వారు చేసిన త్యాగాలను,సేవలను స్మరించుకుంటూ వారికీ మన నివాళి అర్పించడం జరిగింది అన్నారు.యువత శ్రీ పొట్టి శ్రీరాములు చూపిన మార్గాన్ని ఆచరించాల్సిన అవసరం ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో మేయర్ వెంట గిరిజిన సంఘం చైర్మన్ బత్తిన శేఖర్,మాజీ అట్రాసిటీ సభ్యులు చౌటురు శ్రీనివాసులు,నాయకులూ సిరాజ్,షఫీ తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులచే కార్తీక మాస లక్ష దీపోత్సవ బ్రోచర్ ఆవిష్కరణ

### నవంబర్ 8 నుండి 10 దాకా నెల్లూరు నగరంలో ధార్మిక సంబరాలు

### కుటుంబ సమేతంగా విచ్చేసి సర్వేశ్వరుడి ఆశీస్సులు అందుకోండి వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త** పవిత్ర కార్తీక మాసం సందర్భంగా నెల్లూరు విఆర్‌సి మైదానంలో నిర్వహించే లక్ష దీపోత్సవ ఆధ్యాత్మిక కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్‌ను వేమిరెడ్డి దంపతులు ఆవిష్కరించారు. వేలాదిగా భక్త జనులు పాల్గొనే లక్ష దీపోత్సవం నవంబర్ నెల 8 తేది అనగా శుక్రవారం మొదలై డిసెంబర్ 10వ తేది ఆదివారం వరకు కొనసాగనుంది. నెల్లూరు నగరంలోని మాగుంట లే అవుట్ నందు గల విపిఆర్ నివాసంలో నిర్వహించిన బ్రోచర్ ఆవిష్కరణ సందర్భంగా ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ మూడు రోజుల పాటు కొనసాగే ఈ లక్ష దీపోత్సవంలో కుటుంబ సమేతంగా పాల్గొని శివ పార్వతుల ఆశీస్సులు అందుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్షదీపోత్సవ కమిటీ కార్యవర్గ సభ్యులు కంజర్ల భాస్కర్ శర్మ అమంచర్ల వెంకట ప్రభాకర్ రావు, గంధం సునీల్ కుమార్, ఆశం విజయసారధి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీపొట్టి శ్రీరాములు నివాళి అర్పించిన పర్వతరెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమరజీవి శ్రీ పొట్టి శ్రీ రాములు చిత్రపటానికి ఎమ్మెల్సీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్చార్జి పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులు అర్పించారు. శుక్రవారం నెల్లూరు రాంజీ నగర్‌లోని వైఎస్ఆర్‌సిపి నగర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైసిపి నాయకులుతో కలిసి ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం కోసం 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణ త్యాగం చేశారని తెలిపారు. అలాంటి మహనీయుల కృషి ఫలితమే నేడు తెలుగువారి కోసం ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం సాధించుకున్నామన్నారు. అమరజీవి త్యాగాలను ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. 8వ డివిజన్ కార్పొరేటర్ కామాక్షి దేవి, కిషోర్, సాయి గిరీష్, పేర్నిటి కోటేశ్వర రెడ్డి, విద్యార్థి విభాగ నాయకులు శేషు సాయి కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, అబ్దుల్ అజీజ్‌లకు శుభాకాంక్షలు తెలిపిన మల్లికార్జున యాదవ్



**నెల్లూరు రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి టిటిడి బోర్డు సభ్యులుగా రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్‌లకు పదవులు దక్కటం హర్షనీయమని జనసేన పార్టీ సీనియర్ నాయకుడు కోర్ కమిటీ సభ్యుడు నూనె మల్లికార్జున యాదవ్ అన్నారు. వారికి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూనె మల్లికార్జున యాదవ్ మాట్లాడుతూ నిజాయితీగా పనిచేసే నేతలకు పదవులు దక్కటం అభినందనీయమన్నారు. రాష్ట్ర ప్రజలకు వీరిద్దరూ మంచి సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. జనసేన పార్టీ జాతీయ మీడియా అధికార ప్రతినిధి, టిట్కో చైర్మన్ వేములపాటి అజయ్ ఽకుమార్ సూచన మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని నూనె మల్లికార్జున్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జమీర్, సుందర్ రామి రెడ్డి, గునుకుల కిషోర్, నాగరత్నమ్మ, జనసేన నాయకులు వీరమహిళలు పాల్గొన్నారు.

## దీపం 2.0 పథకం కింద లబ్ధిదారులకు

### ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాత వార్త-వైద్యం** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇందులో భాగంగా మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్ల పథకాన్ని నేటి నుండి ప్రారంభించడం జరిగిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి పేర్కొన్నారు. దీపం 2.0 పతకం కింద లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం స్థానిక తొమ్మిదో డివిజన్ నవాబుపేట పరిధిలోని బంగ్లా తోట మంగళవీధి ప్రాంతాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, నవంబర్1 ప్రభాత వార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి శుక్రవారం 21వేల క్యూసె క్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామ ర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 69.102 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 5, ఎన్ఎఫ్‌సికి 500, పెన్నా డెల్టాకు 2100, కండలేరు వరద కాలువకు పదివేల క్యూసెక్కులు వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 99.362మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## ఖజానా ఖాళీ.. ఒకటో తారీకే పింఛన్లు

### వెయ్యికే ఇసుక ధరలు తగ్గిస్తే ధర్నాలు ఎందుకో



**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అండ్ కో రాష్ట్ర ఖజానాన్ని కొల్లగొట్టినా, రాష్ట్రంలో పింఛన్లు ఒకటే తారీకున 65లక్షల మందికి అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే దక్కుతుందని రాష్ట్ర పరిపాలక పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కొనియాడారు. శుక్రవారం నగరంలోని 3వ డివిజన్ దీనాదయాల్ నగర్‌లో నవంబర్ 1వ తేదీ పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ టీడీపీ జిల్లా అధ్యక్షులు ఫేక్ అబ్దుల్ అజీజ్, కమీషనర్ సూర్యతేజలతో కలిసి మంత్రి నారాయణ పాల్గొని.. లబ్దిదారులకి ఇంటికెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ మా మీద కోపంతో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛన్లు సక్రమంగా ఇవ్వకుండా సచివాలయాలకు పిలిపించి అవ్వాతాతల్ని నానా ఇబ్బందులకి గురి చేశాడన్నారు. ఏడాది మహిళలకి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చేస్తామని చెప్పారని.. ఆ కార్యక్రమాన్ని శ్రీకాకుళంలో సీఎం చంద్రబాబు మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభిస్తారని, ఆ తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ ప్రారంభిస్తారన్నారు. ఈ పథకం అంత త్వరగా అమలు చేయడం పట్ల రాష్ట్రంలోని మహిళలందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలందరూ ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళలందరూ సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. ప్రతి నెల నేనే స్వయంగా వచ్చి పింఛన్లు ఇస్తుంటే.. లబ్దిదారుల ఆనందానికి హద్దుల్లేవన్నారు. ఉచిత ఇసుక పాలసీపై వైసీపీ అసత్య ఆరోపణలు చేస్తుందన్నారు. గ్రీన్ ట్రిబ్యూనల్ ఆదేశాల మేరకు అక్టోబర్ 15వ తేదీ వరకు రివర్‌లో సాండ్ తీసేందుకు వీలులేదన్నారు. అక్టోబర్ 15తరువాత ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చామన్నారు. నెల్లూరు సిటీ పరిధిలో మైన్స్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సుమారు నాలుగు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు. దీని వల్ల ట్రాక్టర్ ఇసుక రూ.4వేల నుంచి రూ5వేలు ఉంటే, ఒక్క సారిగా రూ.2వేల నుంచి రూ.1500 లోపే పడిపోయిందన్నారు. దగ్గరగా ఉంటే రూ.1500లు, దూరంగా ఉంటే రూ.2వేల లోపు ఖర్చవుతుందన్నారు. దీంతో ప్రజలు ఇసుకని, ఎంతో ఫ్రీగా స్వేచ్ఛగా తీసుకెళ్తున్నారన్నారు. మొత్తం మీద ఇసుక రేటు రూ.1200లకు రావాలన్న ఆలోచనతోనే ప్రజలకి దగ్గర ఏరియాలో రీచ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇవన్నీ ప్రజలకి తెలుసునని వైసీపీ వాళ్లు చేస్తోన్న రాద్ధాంతాన్ని పట్టించుకునే పరిస్థితిలో ప్రజలు లేరని ఎద్దేవ చేశారు. ఎం చేయాలో ఎలా చేయాలో నాకు ఒకరు చెప్పాల్సిన అవసరం లేదని, నేను అధికారులతో, ప్రజాప్రతినిధులతో నిత్యం మాట్లాడుతూనే ఉంటానన్నారు. ప్రభుత్వం ఏదైతే డిసైడ్ చేస్తుంటే దానిని అమలు చేయడమే మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు బాధ్యత అని చెప్పారు. రాబోయే 10, 15 రోజుల్లో ఇసుక వెయ్యి రూపాయలకే వస్తుందని, ప్రజలకి ఆయన శుభ వార్త చెప్పారు. మేము ధరలు తగ్గిస్తే ఇప్పుడు వైసీపీ వాళ్ల ధర్నా లు చేయడం ఎంటోనని.. అది విడ్డూరంగా ఉందన్నారు. వాళ్ల ఎందు కు ధర్నా చేశారో అర్ధం కాక ప్రజలే నవ్వుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమం, రాష్ట్రాన్ని అభివృది చేయడం రెండు కళ్ల లాంటివన్నారు. రాష్ట్రాభివృద్ధి జరిగితేనే యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. అలాంటి విజన్‌తోనే సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నాయన్నారు. రాష్ట్రానికి ఎంతో పరిశ్రమలు తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. యువనేత, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌బాబు కూడా విదేశాల్లో పర్యటిస్తూ.. మన రాష్ట్రానికి కొత్త పరిశ్రమలు తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. రానున్న ఐదేళ్లలో నగరంలోని రోడ్లు, డ్రైన్లన్నీ పూర్తిగా కంప్లీట్ చేస్తామని చెప్పారు. 2019 నుంచి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ప్రాజెక్టులు ఆగిపోయాయని గుర్తు చేశారు. అప్పుడు ఈ ప్రాజెక్టుల కోసం హడ్కోలోను రూ.100 కోట్లను మంజూరు చేయించానన్నారు. దాంట్లో టిడ్కోలోను ఇచ్చిందని పనులు కూడా ప్రారంభించామన్నారు. హడ్కో నుంచి రూ.156 కోట్లు రావాల్సి ఉంటే గత ప్రభుత్వం వదిలేసిందని ఆరోపించారు. మా మీద కోపం ఉండవచ్చని, ప్రజలేం పాపం చేశారని, ఆ రూ.165 కోట్లు ఎందుకు వదిలేశారని ఆయన గత ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా కంప్లీట్ చేసి నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా చేస్తానని నారాయణ హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్, టీడీపీ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, నారాయణ విద్యా సంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డితో పాటు మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు , 3వ డివిజన్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ ఇచ్చిన ప్రతీ హామీ అమలవుతుంది



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త : రాష్ట్రంలో** పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను క్రమం తప్పకుండా నెరవేరుస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా స్థానం కల్పించుకుంటుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో సూపర్ సిక్స్‌లో భాగంగా శుక్రవారం ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమవేశంలో ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ఒక ప్రభుత్వం ఖజానాను పూర్తిగా ఖాళీ చేసి వెళ్లిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు పూర్తయినా సూపర్ సిక్స్ హామీల్లో పింఛన్ల పెంపు, ల్యాండ్ టైటిలింగ్ రద్దు చేయడమే కాకుండా ప్రస్తుతం మహిళలకు ఉచిత సిలిండర్ల కార్యక్రమాన్ని అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందన్నారు. గత నాలుగు నెలలుగా ప్రభుత్వంలోని అన్ని విభాగాల్లో అధ్యయనం చేస్తూ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా ముఖ్యమంత్రి దూరదృష్టితో ఆలోచించారన్నారు. ప్రస్తుతం ఇసుకపై రాద్ధాంతం చేస్తున్న వైసీపీ నాయకులు గత ఐదేళ్ల ఇసుకను కోట్లాది రూపాయలకు అమ్ముకున్నా.. దానిపై వారే మాట్లాడడం అర్థరహితంగా ఉందన్నారు. ఒక వైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇసుకను ఉచితంగా ఇస్తున్నా దానిపై కూడా ప్రతిపక్ష పార్టీ రాస్తారోకో ధర్నాలు చేయడం ఎంతవరకు సబబన్నారు. పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు మహిళా పక్షపాతి అని నిరూపించుకుని ఈ ఉచిత సిలిండర్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రతిపక్షం ఎన్ని రాద్ధాంతాలు చేసినా.. ఎన్ని విమర్శలు చేసినా వాటిని పట్టించుకోకుండా అభివృద్ధి, సంక్షేమంపైనే ముఖ్యమంత్రి దృష్టి పెట్టారన్నారు. పొదుపు మహిళలను మహరాణులుగా చేయడమే ముఖ్యమంత్రి ఆశయం, తపన అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలకు శ్రీకారం చుట్టేందుకు ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీల్లో జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వంలో ప్రతి పంచాయతీకి కోటి రూపాయలకు పైగా నిధులు విడుదల చేసి అభివృద్ధి కార్యక్రమాలపై శ్రీకారం చుట్టిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వంపై నిందలు వేయకుండా చేస్తున్న అభివృద్ధిని గురించి మాట్లాడాలని హితవు చెప్పారు. అనంతరం మహిళలకు మహిళలకు సిలిండర్లు పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరి రెడ్డి, ఏపీఎం సుబ్బరాజు, ఎంపీపీ టి. పార్వతి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, విన్నకోట రాధాకృష్ణ, సీహెచ్ పెంచలయ్య, టి. అశోక్‌రెడ్డి, సుబ్బనాయుడు, ఆదాల శివారెడ్డి, దాసరి మురళి, రవీంద్రరెడ్డి, బాల రవి, మాజీ ఎంపీపీ ఉమా, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ఎం. సుధాకర్, , మసూద్, శ్రీనివాసులు, హరి,జమీర్, జహంగీర్, జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, మున్వర్‌బాషా, బీజేపీ నాయకులు సుబ్బారావు, చక్రవర్తి, తదితరులు ఉన్నారు.

## ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం



### అర్హులైన ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లు

### త్వరలో తుమ్మలపెంట రోడ్డును ప్రారంభిస్తాం

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**కావలి, నవంబరు 1 ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలో శుక్రవారం మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల కార్యక్రమాన్ని కావలి ఆర్డీవో వంశీకృష్ణతో కలిసి ఎమ్మెల్యే దగుమాటి ప్రారంభించారు. గ్యాస్ సిలిండర్ల వాహనాలకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. లబ్దిదారుని ఇంటికి వెళ్లి సిలిండర్ అందజేసి గ్యాస్ స్టవ్ వెలిగించి టీ పెట్టి ఎమ్మెల్యే అందరికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి మాట్లాడారు.నన్ను ఎమ్మెల్యేగా గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఎక్కువ మెజార్టీ ఇచ్చిన ఈ ఊరు సాధక బాధలు, సమస్యలు తెలుసుకోవడానికి ఈ గ్రామంలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. దీపావళి సందర్భంగా దీపం 2.0 కింద ఉచిత గ్యాస్ ఇవ్వడం మహిళల పట్ల చంద్రబాబుకు వున్న మమకారానికి నిదర్శనమన్నారు. అప్పుల పాలైన రాష్ట్రాన్ని గాడిలో పెట్టడానికి చంద్రబాబు ఒక వైపు నిరంతరం కృషి చేస్తూ, మరో వైపు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారన్నారు. కట్టెల పొయ్య మీద వండుకుని అనారోగ్యం పాలవకూడదని సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నారని తెలిపారు. కావలి నియోజకవర్గంలో మొత్తం లక్షా 748 గ్యాస్ కనెక్షన్లు వున్నాయన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ముఖ్యమంత్రి ప్రత్యేక చర్యలు తీసుకున్నారన్నారు. లబ్దిదారులకు నవంబరు నుండి మార్చి లోపు ఒక సిలిండర్, ఏప్రిల్ నుండి జులై లోపు రెండవ సిలిండర్, ఆగస్టు నుండి నవంబరు వరకు మూడో సిలిండర్‌ను ఉచితంగా పొందవచ్చునని ఆయన తెలిపారు. లబ్దిదారులు గ్యాస్ బుక్ చేసుకున్న 24 గంటల్లో గ్యాస్ సబ్సిడీ ప్రభుత్వం లబ్దిదారుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. గ్రామంలోని సిమెంట్ రోడ్లు, డ్రైన్లు, స్మశానానికి, పొలానికి దారులు త్వరలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రామాయపట్నం పోర్టుతో యువతకు భారీగా ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. ఫిషింగ్ హార్బర్‌తో మత్స్యకార యువతకు స్థానికంగానే ఉద్యోగాలు లభించనున్నాయని తెలిపారు. చంద్రబాబు పాలన రామరాజ్యం తలపిస్తుందని వర్షాలతో చెరువులు జలకళ సంతరించుకున్నాయని తెలిపారు. చిట్ట చివరి ఎకరా వరకు నీటిని అందించే బాధ్యత నేను తీసుకుంటానని నిర్భయంగా ప్రతి ఒక్కరు పంటలు వేసుకోవచ్చని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి దరఖాస్తులు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. లబ్దిదారులకు ఏమైనా సలహాలు, ఫిర్యాదులు చేయవలసినట్లయితే 1967 టోల్‌ఫ్రీ నెంబరుకు తెలియజేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు,మాజీ సెంట్రల్ బ్యాంక్ వైస్ చైర్మన్, మాజీ నుడా డైరెక్టర్ పాలడుగు రంగారావు, ఆర్డీవో వంశీకృష్ణ, కావలి ఎంపిడివో శ్రీదేవి, తహశీల్దార్ శ్రావణ్‌కుమార్, ఎస్‌వో రవి, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలకు ఇచ్చిన మాటను నెరవేర్చిన చంద్రబాబు : ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలో ఎమ్మార్వో ఆఫీసు నందు శుక్రవారం సాయంత్రం దీపం-2.0 మహిళలకు ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల్లో ఒకటైనా మహిళలకు సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు పథకాన్ని, మహిళా సోదరులు సంతోషంగా ఉండాలని దీపావళి పర్వదినాన్ని పురష్కరించుకుని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ పథకానికి లబ్దిదారులుగా వైట్ రేషన్ కార్డుగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి మేనిఫెస్టోలో ప్రకటించినట్లుగా అన్న క్యాంటీన్లు, మెగా డీఎస్సీ, అవ్వాతాతలకు పెన్షన్లు, వికలాంగులకు 6వేల పెన్షన్లు శాశ్వత వికలాంగులకు 15 వేలు పెన్షన్లు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్రానికి అత్యధిక నిధులు వస్తున్నాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని అన్నారు. కందుకూరు నియోజకవర్గంలో 76,862 బీపీఎల్ కార్డులను ఉండటం జరిగిందని, ఈ బీపీఎల్ కార్డులు కలిగిన లబ్దిదారులు అందరికి ఈపథకం వర్తిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ప్రవేశపెట్టారని, సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు ఇస్తామని హామీని ఎన్డీఏ ప్రభుత్వం అమలు చేయడం మహిళలకు ఓ వరం లాంటిదని అన్నారు. అనంతరం 6వ వార్డులోని మక్కా మసీద్ దగ్గర లబ్దిదారుడు షేక్ తాహిరా బేగం ఇంటి వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, బీజేపీ పార్టీ నాయకులు ఘట్టమనేని హరిబాబు, కందుకూరు మండలం తహశీల్దార్ షేక్ ఇక్బాల్, ఎంపీడీఓ రతన్ జ్యోతి, ఇతర అధికారులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంతరాయం లేని విద్యుత్తే లక్ష్యం



**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం :** వినియోగదారులందరికి అంతరాయం లేని విద్యుత్‌ను అందించడమే తమ సంస్థ లక్ష్యమని విద్యుత్ శాఖ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ శుక్రవారం నగరంలోని విద్యుత్ భవన్‌లో విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఇంజనీర్స్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్‌తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ వినియోగదారులకు మెరుగైన విద్యుత్‌ను అందించాలని ఎక్కడా కూడా అంతరాయాలు ఉండకూడదని తెలిపారు. అంతరాయలు లేని విద్యుత్ సరఫరాను వినియోగదారులకు అందించడం ప్రభుత్వ లక్ష్యమని ఆ దిశగా ప్రతి అధికారి పని చేయాలని తెలిపారు. 33/11 కేవీ లైన్లలో పెట్రోలింగ్ పూర్తి చేయాలని తెలిపారు. సిబ్బంది సమస్యలను గుర్తించి ముందస్తుగా మరమ్మత్తులు చేయాలని తెలిపారు. డివిజన్ల పరిధిలో విద్యుత్ సరఫరాతో పాటు ఎటువంటి సమస్యలు తలెత్తిన తక్షణమే వాటి పరిష్కారంలో చొరవ చూపాలంటూ అధికారులను ఆదేశించారు. విద్యుత్ బకాయిల వసూళ్లపై దృష్టి సారించాలని సూచించారు. విద్యుత్ వృధాపై దృష్టి సారించి అరికట్టేందుకు చొరవ చూపాలన్నారు. రైతుల విద్యుత్ సమస్యలైనా ట్రాన్స్ ఫార్మర్ ఫీజులు మార్చడం, కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లను మార్చడం వంటి వాటికి తక్షణం అధికారులు, సిబ్బంది స్పందించాలన్నారు. డీసీ లిస్టు పక్కాగా చేయాలని లేనిచో చర్యలు తప్పవని తెలిపారు. డీసీ లిస్టు గడువులోగా పూర్తి చేసి రెవెన్యూ కార్యాలయానికి పంపని యెడల వారికి షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, పీఎం సూర్యఘర్ ముప్తి బిజిలి యోజన పథకం గృహ వినియోగదారులకు మాత్రమే వర్తిస్తుందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందేందుకు సంబంధిత అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ పథకం కింద లబ్ది పొందేందుకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.పీఎంసూర్యఘర్.జీవోవీ.ఇన్ లో రిజిష్టర్ చేసుకుని ప్రభుత్వ రాయితీ ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. గృహ వినియోగదారులకు ప్రభుత్వం సోలార్ రూఫ్‌టాప్ ప్లాట్ సామర్థ్యం ఒక కిలో వాటుకు నెలకు 120 యూనిట్ల చొప్పున వినియోగదారునికి ఏడాదికి 8వేల రూపాయలు, రెండో కిలో వాట్లకు నెలకు 240 యూనిట్స్ చొప్పున వినియోగదారులకు ఏడాదికి రూ.20వేలు, మూడో కిలో వాట్లకు నెలకు 360 యూనిట్లు చొప్పున వినియోగదారునికి ఏడాదికి 32,400 ఆదా అవుతుందని తెలిపారు. కిలో వాట్ కింద రూ.30వేలు, రెండో కిలో వాట్స్ కింద రూ.60వేలు, మూడు కిలో వాట్‌కు రూ.78వేలు ప్రభుత్వ సబ్సిడీ అందిస్తున్నామన్నారు. సోలార్ రూఫ్ టాప్ గురించి వినియోగదారునికి అందరికి తెలిసేలా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ప్రజలు, వివిధ శాఖల ఉద్యోగులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ప్రభుత్వ కార్యాలయాలు భవనాల మీద సోలార్ రూఫ్ టాప్ నెలకొల్పు అంశాలపై చర్చించారు. సోలాఫ్ రూఫ్ టాప్ సబ్సిడీ పొందుటకు లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంక్ ప్రదీప్ కుమార్‌ని ఈ నెంబర్‌లో 9440905325 సంప్రదించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టెక్నికల్ శేషాద్రి బాలచంద్ర, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మునీంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్స్ తిరుపతయ్య, నరసింహారావు పాల్గొన్నారు.

## సీతారామపురం తహసిల్దారు కార్యాలయం వద్ద దళితుల ధర్నా



**సీతారామపురం నవంబర్ 1 ప్రభాతవార్త :** 70 సంవత్సరాలుగా దళితుల ఆధీనంలో ఉన్న భూమి దళితులకే చెందాలని సీతారామపురం తహసిల్దారు కార్యాలయం ఎదుట మారంరెడ్డిపల్లి మాదిగలు ధర్నా నిర్వహించారు. 70 సంవత్సరాల క్రితం పెద్దల ఒప్పందంతో చాకలి,మాదిగలు, వారివారి సాగు సౌకర్యం కొరకు పరస్పరం మాన్యాలు మార్చుకొని ఏలాంటి సమస్య లేకుండా ఉన్న భూమిపై రెడ్ల పేర్లు అడంగల్‌లో ఎక్కించడం అన్యాయమని అది తమకే దక్కాలని తహసిల్దారుని కలిసి వినతిపత్రం అందించి ధర్నా చేశారు. తహసిల్దారు మరియు విఆర్ఒ వేరేవారి పేర్లు ఎక్కించేటప్పుడు సమగ్రమైన విచారణ చేపట్టకుండా ఒక్కరు ఇచ్చిన తప్పుడు సమాచారంతో అడంగల్‌లో ఎక్కించడం జరిగిందని వారు తెలిపారు. భూమిపై వచ్చి విచారణ చేపట్టకుండా విఆర్ఒ ,తహసిల్దారు ఈ అన్యాయానికి ఒడిగట్టారని వారు ఆరోపించారు. తహసిల్దారు తనపై అధికారులకు తప్పుడు సమాచారం అందిస్తు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు సర్వేనెంబర్ 190/2మరియు 132/3 భూములపై పూర్తి విచారణ చేసి తప్పుచేసిన రెవిన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో మారెంరెడ్డిపల్లి దళితులు కలివెల ఏలిషకుమార్, నాగయ్య, అర్లప్ప, ఏలిశెమ్మ, బాలమ్మ, జయమ్మ, నాగయ్య, రాణమ్మ, తదితరులు న్నారు.

## మాజీ మంత్రి కాకాని గోవర్దన్ రెడ్డి సంస్కారం నేర్చుకో టిడిపి ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున్ యాదవ్ హితవు



**ముత్తుకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త ;** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సంస్కారం నేర్చుకోవాలని సిఎం నుంచి మంత్రులను సైతం ఏకవచనంతో మాట్లాడం సరికాదని ముత్తుకూరు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జున్ యాదవ్ హితవు పలికారు. ఆయన శుక్రవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి నారాయణ ఉచిత ఇసుక పాలసీ గురించి మాట్లాడితే దాన్ని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మాట్లాడఉుతూ నారాయణ అంటూ పేరు పెట్టి సంభోదించ్చారన్నారు. మంత్రిని, సిఎంను కూడా కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్లు పెట్టి మాట్లాడడం సరికాదని దీన్ని సంస్కారం అనిపించుకోరని హితవు పలికారు. అయితే 2014 – 15లో మీరు మద్యం కేసులో ఇరుక్కున్నపుడు ఇదే మంత్రి నారాయణ ఇంటి చుట్టూ తిరుగుతూ సార్ సార్ అని సంభోదించిన విషయాలు మరిచిపోయావా అని ప్రశ్నించారు. ఇకనైనా మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి సిఎంని, మంత్రులు, ఎమ్మెల్యేలను సంభోధించే తప్పుడు సంస్కారవంతమైన రీతిలో వ్యవహరించాలని హితవు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మునిరెడ్డి, టిడిపి మండల మైనార్టీ నాయకులు షఫీవుల్లా, పట్టణ అధ్యక్షులు బులిగర్ల శ్రీనివాసులు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో క్రాకర్స్ పంపిణీ




**నెల్లూరు అర్బన్, నవంబర్ 1, ప్రభాతవార్త :** సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో స్వర్ణదీపం చారిటబుల్ ట్రస్ట్ వికలాంగులు, అనాధలు, వృద్ధుల వసతి గృహం ఆశ్రమం నందు దీపావళి సందర్భంగా క్రేకర్స్ పంపిణీ చేయడం జరిగింది. వారితో కలిసి దీపావళి పండుగ జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింహ పూరి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నయమతుల్లా, సింహపురి సోషల్ సర్వీస్ సెక్రెటరీ షేక్ ఆరిఫ్, సింహపురి సోషల్ సర్వీస్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిభిరం



**ముత్తుకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త :** కృష్ణపట్నం గ్రామ పంచాయితీలోని ఆర్కాట్ పాలెంలో ఆధాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఆధాని పౌండేషన్ శుక్రవారం ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించింది. డాక్టర్ సహర్జన్ ఆధ్వర్యంలో పలువురికి పరీక్షలు నిర్వహించి మందులను పంపిణి చేశారు. ముఖ్యంగా జర్వం, దగ్గు, ఒళ్లు నొప్పులు కలిగిన వారు వైద్య శిభాంనికి వచ్చి వైద్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కలువాయమ్మ సన్నిధిలో దేవి మూల మంత్ర హోమాలు



కలువాయి నవంబర్ 1 ప్రభాతవార్త : కలువాయి గ్రామ దేవత శ్రీకలువాయమ్మ ఆలయంలో శుక్రవారం అమావస్య సందర్భంగా దేవి మూల మంత్రహోమాలను దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీ మహాగణపతి నవగ్రహ,త్రయంభక గ్రామ దేవతల మూల మంత్రహోమాలతో పాటు శ్రీ మహాలక్ష్మీదేవి మూల మంత్ర హోమం నిర్వహించారు. పూర్ణాహుతిని యాజ్ఞశ్వేరునికి సమర్పించి అనంతరం భక్తులు పాల్గొని హోమ పూజ ద్రవ్యాలను హోమం నందు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.అనంతరం ఆలయ పూజారులు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. గ్రామ సుభిక్షం కొరకు ప్రతి అమావాస్యనాడు దేవి మూల మంత్ర హోమాలను నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు.ప్రతి శుక్రవారం సాయింత్రం నిర్వహించే ప్రసాద వితరణలో పునగాని కలువాయమ్మ ,మస్తానమ్మ దంపతులు వారి కుటుంబసభ్యులు పాల్గొని ఉభయకర్తలుగా వ్యవహరించారు.

## ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవరతరణ దినోత్సవం




**బుచ్చి నవంబర్ 1 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చెన్నూరురోడ్డులోని అమరజీవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్ ప్రెసిడెంట్ గాదంశెట్టి శ్రీనివాసులు, సెక్రటరీ మాలేపాటి రవికుమార్, ట్రెజరర్ బుచ్చ సుబ్బారావు, జోన్ చైర్మన్ సోల్లేటి ప్రభాకర్,డిస్టిక్ ఆఫీసర్ కారంశెట్టి ప్రసాద్, బిజెపినాయకులు ఇనుగూరు బాలయ్య ఇనుగూరు సుబ్బారావు , సుబ్బారావు వాసవీక్లబ్ మెంబర్లు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు అమరజీవి త్యాగాన్ని కొనియాడారు. తెలుగువారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని అమరణ నిరాహారదీక్ష చేపట్టి అశువులు బాసిన మహానీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. అటువంటి మహానాయుల్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

## విద్యార్థులకు బహుమతులు పంపిణీ



**అనుమసముద్రంపేట, నవంబర్1ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని ఠాగూర్ ఇంగ్లీష మీడియం స్కూల్లో కరస్పాండెంట్ సి.హెచ్.వి.రమణారెడ్డి, డైరెక్టర్ దొరస్వామిరెడ్డిల సహకారంతో పోలీస్ అమరవీరుల సంస్కరణ దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా స్థానిక ఎస్ఐ ఎ.సైదులు ఆధ్వర్యంలో విద్యార్థులకు రోల్ ఆఫ్ యూత్ టు ప్రివెంట్ సైబర్ క్రైమ్ అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ఈపోటీల్లో ప్రతిభ కనరపరచిన విద్యార్థులకు ఎస్ఐ బహుమతులు పంపిణీ చేశారు. పి.వి.హేమ మొదటి బహుమతి, వి.సాయి ద్వితీయ బహుమతి, పి.ప్రవల్లిక తృతియ బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో పోలీసుల విధులను విద్యార్థులకు తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాల వలన సమాజంలో ఎలా మోసాలకు గురవుతున్నారు అనే అంశాలను ఉదాహరణలతో తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ ఎ.సైదులు, పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్.వి.రమణారెడ్డి, డైరెక్టర్ దొరస్వామిరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యత లేని తినుబండారాలను అమ్మేవారి పై చర్యలు తీసుకొండి

**వరికుంటపాడు, నవంబర్ 1,ప్రభాతవార్త :** నాణ్యత లేని నాసిరకం తినుబండారాలను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి ఆంధ్రప్రదేశ్ కన్జ్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ చల్లగాలి వెంకటమోహన్ ఫిర్యాదు చేసారు.ఫిర్యాదు పై స్పందించిన ఉపముఖ్యమంత్రి కార్యలయం అధికారులు శుక్రవారం ఆయనను చరవాణీలో సంప్రదించి వివరాలు సేకరించారన్నారు.ముఖ్యంగా పాఠశాలల వద్ద నాణ్యతలేని తినుబండారాలను అమ్ముతుండడంతో అవి తిన్న చిన్నారులు రోగాలు బారిన పడుతున్నారని అలాంటి పదార్దాలను తయారు చేసి అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు చల్లగాలి వెంకట మోహన్ తెలిపారు.

## మార్కిస్ట్ పార్టీ నేత చిమటా గణపతి మృతి

**కావలి, నవంబరు 1 ప్రభాతవార్త :** మార్కిస్ట్ పార్టీ కావలి తాలుకా కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడుగా పనిచేసిన చిమటా గణపతి (87) విశాఖపట్నంలో గురువారం మృతి చెందారు. కావలి డివిజన్‌లోని కొండాపురం మండలం సాయిపేట గ్రామ నివాసి. కావలి జవహర్ భారతిలో డిగ్రీ పూర్తి చేశారు. ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో తొలితరం సాయిపేట నాయకులు దామా చెంచయ్య, పొందూరు వెంకటయ్యలతో పాటు యువజన సంఘం గ్రామ కార్యదర్శిగా పనిచేస్తూ గణపతి పార్టీ సభ్యత్వం పొందారు. 1960లో జరిగిన భూమి శిస్తు, అధిక ధరల వ్యతిరేక పోరాటంలో అరెస్ట్ అయి మూడు నెలలు జైలు జీవితం గడిపారు. పార్టీ చీలికల అనంతరం మార్కిస్ట్ పార్టీ వైపు నిలిచి ఆనాటి నక్సలైట్ల దాడులను ఎదుర్కొని నిలబడ్డారు. ఎమర్జన్సీలో కొద్దికాలం రహస్య జీవితం గడిపారు. రైల్వే సమ్మె సందర్భంగా బిట్రగుంట ఉద్యమానికి గట్టి ఉద్యమకారుడుగా నిలబడ్డారు. కావలి రైతాంగం అఖిలపక్ష ఉద్యమానికి సారధిగా నిలిచారు. కావలి జవహర్ భారతి కళాశాల విద్యార్ది ఉద్యమాన్ని అంటిపెట్టుకుని విద్యారంగానికి అనేక మందిని పూర్తి కాలం కార్యకర్తలుగా ప్రోత్సహించి పంపించారు. ఆయన మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## బాధితురాలన్ని పరామర్శించిన మేయర్ స్రవంతి



**చేజర్ల నవంబర్ 1 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలోని యనమదల గ్రామంలో ఇటీవల బాలికపై వేదింపులు కేసు నమోదు అయిన నేపద్యంలో నెల్లూరు నగర మేయర్ స్రవంతి గోవర్ధన్ శుక్రవారం బాధితురాలిని పరామర్శించారు.ఈ సందర్భంగా బాధితురాల నుండి వివరాలు అడిగి తెలుసు కున్నారు. బాధితురాలకి అన్ని విధాలా అండగా ఉంటామని హామి ఇచ్చారు. నిందుతులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు పాల్గోన్నారు.

## మరుగుదొడ్లు మరమ్మత్తులకు 2 లక్షలు : ఎమ్మెల్యే

**విడవలూరు, నవంబర్ 1, ప్రభాత వార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ గురునాథ అయ్యప్ప స్వామి ఆలయ మౌలిక సదుపాయాలకు 2 లక్షలు విపిఆర్ ఫౌండేషన్ ద్వారా అందించ డం జరుగుతుందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వెల్లడిం చారు. విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడఉుతూ ఈ ఆలయం మరో శబరిమల ఆలయం అందరూ సర్వాంగ సుందరంగా ఆలయాన్ని తీర్చిదిద్దాల న్నా రు. నేటి నుండి కార్తీక మాసం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని అపద్భందు చైర్మన్, ఆలయ నిర్వాహణ అధికారికి, పంచాయితీ సర్పంచ్‌కి తెలియజేశారు. ఈ నెల నుండి జనవరి వరకు అయ్యప్ప భక్తులు మాలధరణం ధరించి స్వామి వారిని దర్శించేందుకు వందల సంఖ్యలో వస్తుంటారు. అందువల్ల ప్రజలకు సదుపాయాలను కల్పించాలన్నారు. ఆలయ అర్చకులు పంచాయితీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం చేస్తే చెక్ రద్దు చేస్తాం : ఎమ్మెల్యే హెచ్చరిక

**విడవలూరు, నవంబర్ 1, ప్రభాతవార్త :** మండలం చౌకచర్ల పంచాయితీ తుమ్మ గుంట గ్రామానికి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి రావడంతో గ్రామ ప్రజలు మాట్లాడుతూ సర్పంచ్ గ్రామ పంచా యితీ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తూ గ్రామాన్ని గాలికి వదిలేసారని తెలియజే శారు. దీంతో ఎమ్మెల్యే పరిపాలకులు, అదికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి ఎం దుకు గ్రామాన్ని శుభ్రపరచడం లేదన ప్రశ్నించగా సాకులు చెప్పడంతో మరోసారి గ్రామ అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం చేస్తే పంచాయితీ సర్పంచ్ చెక్కు రద్దు చేస్తామని హెచ్చరించారు. దీంతో గ్రామ ప్రజలు ఎమ్మెల్యేను అభినందించారు. అనంతరం టిటిడి బోర్డు నెంబర్‌గా నియమితులవ్వడంతో శాలువాలతో ఘన సన్మానం చేశా రు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సమాధి శ్రీనివాసులు, సురేష్, గ్రామ సర్పంచ్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాభావాన్ని అలవర్చుకోవాలి

**నెల్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త-వైద్యం :** యువత పేదలు, అభాగ్యులకు సేవ చేయడం అలవర్చుకోవాలని ప్రభుత్వ పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దా నాయక్ అన్నారు. కేంద్ర యువజన వ్యవహారాల, క్రీడా మంత్రిత్వ శాఖ సహకారంతో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో సేవా సే సీకెన్ కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని పెద్దాసుపత్రిలో నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలతో సాటి మనిషిని ఆదుకోవడమే కాకుండా దేశ భక్తిని పెంపొందించవచ్చన్నారు. ఆసక్తి గల నర్సింగ్ స్టూడెంట్స్‌ను ఎంచుకుని మైభారత్ పోర్టల్‌కు అనుసంధానం చేసి నెల రోజుల పాటు సేవా కార్యక్రమాలు ఆసుపత్రి ముట్టేందుకు నెహ్రూ యువకేంద్రం ముందుకు రావడం సంతోషకరమన్నారు. డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మస్తాన్ భాషా మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు నిత్యం యాక్సిడెంట్ కేసలు వస్తుంటాయన్నారు. అలాంటి వారికి అత్యవసర చికిత్సలు అందించడంలో సర్జరీ అయిన పేషెంట్లకు మందులు,ఇతర సహకార మందించడంలో ఇతర పరీక్షలు చేసేటప్పుడు సేవా సే సీకెన్లో చేరిన నర్సింగ్ సిబ్బంది అందించే అదనపు సేవలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి మహేంద్రరెడ్డి, పీహెచ్‌సీ గౌరవ అధ్యక్షులు జయప్రకాష్, అధ్యక్షులు శాఖపరు వేణుగోపాల్, నెల్లూరు నర్సింగ్ స్కూల్ ట్యూటర్ సుప్రియ, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## దీపావళికి " దీపం " వెలిగించిన ఘనత చంద్రబాబుదే



**కలువాయి నవంబర్ 1 ప్రభాతవార్త :** దీపావళికి " దీపం " వెలగించి ఆడపడుచుల ముఖాలలో చిరున వ్వులు చూసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని కూటమి నాయకులు, బాలాజి హెచ్‌పి గ్యాస్‌ఏజన్సీ నిర్వాహకులు మేకపాటి వెంకట నరసారెడ్డి ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్లు అర్హులైన ప్రతి ఒక్కరికి దీపం 2 ద్వారా ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.శుక్రవారం హెచ్‌పి గ్యాస్ ఏజన్సీ కార్యాలయం నందు వినియోగదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని 9 వేలకు పైగా ఉన్న వినియోగదారులు రేషన్‌కార్డు ఆధార్‌కార్డులను గ్యాస్ డీలర్ వద్ద ఇకెవైసి చేయించుకోవాలని తెలిపారు. అదే విధంగా పూర్తి నగదు చెల్లించి సిలిండర్ తీసుకున్న యడల ప్రభుత్వం వారి అకౌంట్ల నందు డబ్బు జమ చేస్తుందని తెలిపారు. వీటిపై ఏదైనా సమస్య ఏదురైతే టోల్‌ఫ్రీ నెంబర్ 1967 కు తెలియజేయాలని కోరారు. మొదట సిలిండర్ మార్చి 31 లోపు,2 వ తేది జులై 31 లోపు, మూడోది నవంబర్ 31 లోపు వినియోగ దారులు తీసుకోవచ్చునని నిర్వాహకులు తెలిపారు.ఈకార్యక్రమంలో పెంచల కోన ట్రస్టు బోర్డు మాజీ సభ్యులు పీర్ల సోమయ్యయాదవ్, గడ్డం కిషోర్‌రెడ్డి, జగదల్‌నాయుడు, కూటమినాయకులు,గ్యాస్ ఏజన్సీ సిబ్బంది వినియోగదారులు పాల్గోన్నారు.

## బస్సు తగలి మహిళకు గాయాలు



**బుచ్చి నవంబర్ 1ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలోని స్థానిక రాఘవరెడ్డి కాలనీ వద్ద ముంబై జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.పాముూరు నుండి నెల్లూరుకు వెళుతున్న బస్సు రోడ్డు దాటుతున్న మహిళలకు తగలడంతో ఆమె కిందపడిపోయింది. ఈ ఘటనలో మహిళకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఆమెను వెంటనే స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆమెతోపాటు 2 సంవత్సరాల పాపకూడా ఉంది.పసిబిడ్డకు ఏమి కాకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. సమాచారం అందుకున్న ఎస్ఐ సంతోష్‌రెడ్డి సంఘటనా స్థలానికి వచ్చి వివరాలు సేకరించారు.గాయాలైన మహిళకు వైద్యులు వైద్యం చేయాలని ప్రయత్నించగా ఆమె సహకరించకపోవడంతో వైద్యులు నానా అవస్థలు పడి ఆమెను నెల్లూరు వైద్యశాలకు తరలించారు.

## అబ్దుల్ మస్తాన్‌ని పరామర్శించిన పర్వతరెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త :** నెల్లూరు నగరంలోని 42వ డివిజన్ వైఎస్ ఆర్‌సిపి నాయకులు అబ్దుల్ మస్తాన్‌ని నెల్లూరు సిటి ఇన్చార్జి ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. గుండె సంబంధిత బాధతో అనారోగ్యానికి గురై నెల్లూరు ఓ ప్రైవేటు హాస్పిటల్‌లో చేరిన అబ్దుల్ మస్తాన్‌కి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. మెరుగైన చికిత్స కోసం డాక్టర్లతో హాస్పిటల్‌లో యాజమాన్యంతో ఆయన మాట్లాడారు. అవసరమైన అన్ని ఏర్పాట్లు దగ్గరుండి చూసుకున్నారు. అబ్దుల్ మస్తాన్‌తో మాట్లాడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్ని విధాలుగా అండగా ఉంటామని పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అధైర్య పడద్దంటూ భరోసా ఇచ్చారు.

## దీపం పథకం కార్యక్రమంలో పాల్గొన్న కోటం రెడ్డి



**నెల్లూరు రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త :** రూరల్ నియోజకవర్గం పరిధిలోని 36వ డివిజన్ బట్వాడి పాలెం సెంటర్‌లో దీపం పథకాన్ని ప్రారంభించిన నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లబ్ధిదారులకు సిలిండర్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ చెప్పిన ఒక్కొక్కటి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేరుస్తున్నారన్నారు. రాష్ట్రం అన్ని విధాల వైసిపి హయాంలో అనాలోచిత నిర్ణయాలతో ఆర్థికంగా నష్టపోయిందని అన్నారు. మన ప్రభుత్వం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో అటు అభివృద్ధి ఇటు సంక్షేమం ఒక్కొక్కటిగా గాడీలు పెడుతున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ ప్రభుత్వానికి అండగా నిలవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నాగ సంతోష్ అనూష, టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ పిండి శాంతి శ్రీ, టిడిపి నాయకులు పిండి సురేష్, తాటి వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇంచార్జిలు సురేంద్రబాబు, మన్యం పెంచలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మహనీయుడు పొట్టి శ్రీరాములు

### కావలి ఎమ్మెల్యే దగుమాటి

**కావలి,నవంబరు 1 ప్రభాతవార్త** తెలుగు వారి ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తి, తెలుగు వారంతా ఒకే రాష్ట్రంగా వుండాలని, భాషాప్రయుక్త రాష్ట్రాలు వుండాలని ప్రాణాలు సైతం త్యాగం చేసిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. పొట్టి శ్రీరాములు త్యాగఫలితంగా ఏర్పడిన నాటి ఆంధ్ర రాష్ట్ర అవతరణ సందర్భంగా కావలి ట్రంకురోడ్డులోని అమరజీవి విగ్రహానికి శుక్రవారం ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కావలి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. తెలుగు వారంతా ఒకే రాష్ట్రంలో వుండాలని అమరజీవి పొట్టి శ్రీరాములు కృషి చేశారన్నారు. ఆయన ప్రాణత్యాగ ఫలితంగా 1956 నవంబరు 1న ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాటి ప్రభుత్వాలు ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవంగా జరిపారన్నారు. ఇటీవల జరిగిన పరిణామాల నేపధ్యంలో ఆంధ్ర, తెలంగాణా విడిపోయిన తర్వాత జూన్ 2న ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశ చరిత్రలో భాషాప్రయుక్త రాష్ట్రం కోసం 56 రోజుల పాటు ఆమరణ దీక్ష చేపట్టి అమరుడైన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన దహన సంస్కారాలకు సైతం ఎవరు ముందుకు రాని సమయంలో సాదు సుబ్రమణ్యం, ఘంటసాల వెంకటేశ్వరరావుల పిలుపుతో లక్షలాది మంది జనం మద్రాసుకు తరలివచ్చారన్నారు. పొట్టి శ్రీరాములు అంతిమ సంస్కారాలలో పాల్గొనడం జరిగిందన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను పుణికిపుచ్చుకుని తెలుగు వారు తలెత్తుకునే విధంగా తెలుగు భాషను రెండో ప్రాధాన్యత భాషగా నిలబెట్టిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి తెలుగు జాతి విలువను ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింపజేసిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు.ఈ కార్యక్రమంలో కావలి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తటవర్తి రమేష్, టిడిపి పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి



జ్యోతిబాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షురాలు అర్షియాబేగం, టిడిపి నేతలు తటవర్తి వాసు, తిరివీధి ప్రసాద్, కోట రమేష్, ఆర్యవైశ్య నాయకులు, టిడిపి, బిజెపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కందుకూరు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**కందుకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త :** కందుకూరు వాసవి క్లబ్ లెజెండ్స్ కందుకూరు వారి ఆధ్వర్యంలో స్థానిక బండ్లమిట్ట సెంటర్లో ఉన్న అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహం ముంఉదు వారి పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలిండియా వాసవి స్త సముదాయాల మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు నిస్వార్ధ త్యాగఫలమే ఆంధ్ర రాష్ట్ర అవతరణ అని అన్నారు. అటువంటి మహనీయుడిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలనిఅన్నారు. ఆర్యవైశ్యులు అంటే సేవకు, త్యాగానికి, శౌర్యానికి, దానగుణానికి ప్రతిరూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ లెజెండ్స్ ప్రెసిడెంట్ సేవా హృదయ రవ్వా శ్రీనివాసులు(ఎల్ఐసీ ఏజెంట్), అల్లూరయ్య, కోట నరసింహం, మురారిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో ఘనంగా వల్లభాయ్ పటేల్ జయంతి



**బిట్రగుంట, నవంబరు 1 ప్రభాతవార్త :** బోగోలు మండలం కడనూతల గ్రామంలోని రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం భారత మొట్టమొదటి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.యన్.రెడ్డి మాట్లాడుతూ జాతీయ సమాఖ్య దినం(నేషనల్ యూనిటీ డే)గా పాటిద్దామని బిటెక్ విద్యార్థిని, విద్యార్థులతో ప్రమాణం చేయించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ భారతదేశానికి చేసిన సేవలు తెలియజేశారు. పటేల్ రాచరిక రాష్ట్రాలను భారత సమాఖ్యలో విలీనం చేయడానికి చేసిన తిరుగులేని ప్రయత్నాలకు భారతదేశపు ఉక్కు మనిషి అని పిలవబడ్డాడన్నారు. వల్లభాయ్ పటేల్ భారతదేశపు మొదటి ఉప ప్రధాని అయ్యేందుకు ర్యాంకుల ద్వారా ఎదిగారని, ఆయన రిపబ్లిక్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక సభ్యుడు కూడా అని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడడానికి కారణాలు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్అండ్ఎస్‌హెచ్ఓడి డాక్టర్ లక్ష్మి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఎ.కిరణ్‌కుమార్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు



**వరికుంటపాడు, నవంబర్1, ప్రభాతవార్త:** మండలంలో దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహిం చుకున్నా రు. ఉదయం నుండి మహిళలు అత్యంత భక్తి శ్రద్దలతో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక నైవేద్యాలు, పూలతో అలంకరించి పూజలు చేశారు. సాయంత్రందీపాలు వెలిగించి , టపాసులు కాల్చుతూ చిన్నారులు .పెద్దల తో కలిసి కుటుంబ సమేతంగా వేడుకలను నిర్వహించారు.

## పొగాకు రైతులకు ఎరువులు పంపిణీ



**మర్రిపాడు, నవంబర్1ప్రభాతవార్త:** మండలంలోని డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో పొగాకు రైతులకు జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ ద్వారా 2024-25 పంట కాలానికి పొగాకు బోర్డులో ఎరువులకు ఇండెంట్ ఇచ్చిన పొగాకు రైతులకు ఎరువులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా వేలం కేంద్ర నిర్వహణాధికారి జి.రాజశేఖర్ మాట్లాడుతూ పొగాకు రైతులకు క్రాప్‌కమిటీ సమక్షంలో డిసిఎంఎస్ నెల్లూరు ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా రైతులకు తక్కువ ధరలకు ఎరువులను సరఫరా చేస్తుందని దీని వలన రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారికి అవసరమైన సమయంలో ఎరువులు పొందుతున్నారని , పొగాకు రైతుల సంక్షేమానికి కావాల్సిన అన్ని సదుపాయాలను పొగాకు బోర్డ్ కల్పిసుత ఒన్నారు. డిసిఎస్ఎస్ బిజినెస్ మేనేజర్ వెంకటస్వామి మాట్లాడుతూ పొగాకు రైతులకు డిసిఎంఎస్ ద్వారా ఎటువంటి లాభాలను ఆశించకుండా ప్రతి సంవత్సరం ఎరువులకు పొగాకు బోర్డు క్రాప్ కమిటీ సహకారంలో తగిన సమయంలో సరఫరా చేస్తోందని దీనికి నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తిక్ కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో బోర్డు సిబ్బంది, పొగాకు రైతులు పాల్గొన్నారు.

## 92శాతం పించన్లు పంపిణీ



**మర్రిపాడు, నవంబర్1ప్రభాతవార్త:** మర్రిపాడు మండలంలో సామాజిక ఎన్‌టిఆర్ భరోసా పించన్లు గ్రామ సచివాలయ సిబ్బంది శుక్రవారం పంపిణీచేశారని ఎంపిడిఒ నాగేశ్వర ప్రసాద్ తెలిపారు. మండలంలోని 17 గ్రామ సచివాలయాల్లో 6191 పెన్షన్లకు గాను 92శాతం లబ్ధిదారులకు అందజేశామని ఎంపిడిఒ తెలిపారు.

## కావలి రైల్వే స్టేషన్‌లో తల్లి, కూతురు మృతి



**కావలి, నవంబరు 1 ప్రభాతవార్త ;** కావలి పట్టణ రైల్వే స్టేషన్‌లో 2వ ప్లాట్‌ఫారం దాటుతుండగా నత్తల వజ్రమ్మ(60), కుమార్తె గార్నెపూడి శిరీష (30)ను కోయంబత్తూరు ఎక్స్‌ప్రెస్ రైలు ఢీకొనడంతో ఇద్దరు మృతి చెందారు. కావలి రాజా వీధికి చెందిన శిరీష తల్లి వజ్రమ్మను బాపట్లకు ప్యాసింజర్ రైలులో ఎక్కించేందుకు పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనింది. దీంతో ఇద్దరు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నుముట్టాయి. కావలి రైల్వే ఇన్‌చార్జ్ ఎస్ఐ జి.మాలకొండయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అమరజీవి ఆశయాల బాటలో అందరు పయనిద్దాం



**కావలి, నవంబరు 1 ప్రభాతవార్త :** అమరజీవి ఆశయాల బాటలో అందరు పయనించాలని బిజెపి నేతలు పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కావలి పట్టణ ట్రంకురోడ్డులోని అమరజీవి విగ్రహానికి శుక్రవారం బిజెపి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పి ంచారు .ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, అసెంబ్లీ కన్వీనర్ సి.వి.సి.సత్యం, ప్రముఖ వస్త్ర వ్యాపారవేత్త, జీఎస్టీ మెంబర్ అమరా వెంకట సుబ్బారావులు మాట్లాడారు. పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేపట్టి అశువులు బాసి ఆంధ్రులకు ప్రత్యేక రాష్ట్రం తీసుకొచ్చిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. ఆయన త్యాగఫలమే నేటి ఆంధ్రప్రదేశ్ అన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన పోరాటం ప్రతి తెలుగువాడికి గర్వకారణమన్నారు. అమరజీవి ఆశయాలకు అనుగుణంగా బిజెపి పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు పాల్గొన్నారు.

## డాక్టర్ ఆల్వార్‌దాస్ 94వ జయంతి వేడుకలు



**నెల్లూరు, నవంబరు1 ప్రభాతవార్త-విద్య :** వివేకానంద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి స్టేడియంలో వాకర్స్ ఇంటరే ్నషనల్ ఫౌండర్ డాక్టర్ ఆల్వార్‌దాస్ 94వ జయంతి వేడుకలను నిర్వహించారు. తోలుత ఆయన చిత్రపటానికి వాకర్స్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాస్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు డివి.సుబ్బరాజు, కార్యదర్శి స్వర ్ణరమేష్ బాబు, సభ్యులు జయదేవ్, రాఘవేంద్రశెటి ్ట, పొన్నం రవిచంద్ర, ప్రసాద్, గోపీనాధ్, వెంకట్రావు, కొండారెడ్డి, ఓబుల్‌రెడ్డి, చంద్రమౌళి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్పందన పిటీషన్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించిన కార్య దర్శులు స్పందనలో వచ్చే పిటీషన్లపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని సకాలంలో పరిష్కరించేలా దృష్టి పెట్టాల్సి న అవసరం ఉందని ఈవోపీ ఆర్డీ శ్రీనివాసరావు అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పం చాయతీలో రికార్డులను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రస్తుతం వర్షాకాల సీజన్ కావడంతో రక్షిత నీటి పథకాలకు తరచుగా క్లోరినేషన్ చేయించడమే కాకుండా క్రమం తప్పకుండా ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశుభ్రం చేసేలా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఎక్కడైనా మంచినీటి పైప్‌లైన్ లీకేజీలు ఉంటే వెంటనే వాటికి మరమ్మతులు చేయించేలా దృష్టి పెట్టాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా స్పందనలో వచ్చిన పలు పిటీషన్లను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హజరత్‌బాబు, తదితరులు ఉన్నారు.

## ఆర్యవైశ్య నేతల ఆధ్వర్యంలో ఘనంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**పొదలకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్స వాన్ని శుక్రవారం ఆర్యవైశ్య సంఘం నేతలు ఘనంగా నిర్వహించారు. స్థానిక పంచాయితీ బస్టాండు ఆవరణంలోని శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా ఆర్యవైశ్య నాయకులు గుర్రం మీరా మధు, అమర్తలూరు చెంచయ్య, ఆదూరు వెంకటసుబ్బయ్యలు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆశయాలను సాధించాలన్నారు. 1953 నవంబర్ 1న తెలుగు మాట్లాడే 11 జిల్లాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రజలు మాట్లాడే భాష ఆధారంగా ఏర్పడిన తొలి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ చరిత్రకెక్కిందన్నారు. మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాములు వారసులుగా నేడు ఆర్యవైశ్యులు కొనసాగుతున్నారంటే రాష్ట్రానికి దేశానికి ఆ మహానుభావులు చేసిన సేవలే కారణమని అన్నారు. తెలుగు మాట్లాడే వాళ్లకు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరాహారదీక్ష చేస్తూ తన ప్రాణాలను త్యాగం చేసి అమరజీవిగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా మజ్జిగ, స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం ఇటీవల అకాల మరణం పొందిన కిషోర్ ఆత్మ శాంతి కోసం రెండు నిమిషాలు మౌనం వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు రూరల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అమర్తలూరు చెంచయ్య, పొట్టి సుధాకర్, ఆకులూరి విజయ, పిన్నెల ప్రభాకర్, రాజా, సురేంద్ర, తన్నీరు సాయి, చిన్ని, రవి, అనిశెట్టి వెంకటేశ్వర్లు, మణిస్వామి, చిట్లూరు సుబ్రమణ్యం, వెంకటేశ్వర్లు, ఆకులూరు మధు, తరుగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వింజమూరులో ఘనంగా దీపావళి

**వింజమూరు, నవంబర్1ప్రభాతవార్త:** వింజమూరు మండలంలో దీపావళి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే ధన త్రయోదశి, లక్ష్మీపూజ నిర్వహించారు. సాయంత్రం ఇంటింటా ఎ దీపాలు లోగిళ్ళలో ప్రమిదల వెలుగులు, వీధుల్లో పటాకుల మోతలతో దీపావళిని ఘనంగా నిర్వహించారు. చిన్న, పెద్ద, ధనిక, పేద తేడా లేకుండా తదీపావళిని వేడుకగా నిర్వహించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా నిర్వహించే పండుగ దీపావళిని నిర్వహించారు. ధన త్రయోదశి, లక్ష్మీపూజలు నిర్వహించారు. చిన్నారులు, యువత పోటాపోటీలుగా బాణాసంచా పేల్చి ఆనందం వ్యక్తం చేశారు.

## బిసి బాలికల వసతి గృహానికి వాటర్‌ట్యాంక్ వితరణ



**కావలి రూరల్, నవంబరు 1 ప్రభాతవార్త :** కావలి పట్టణ మినీ స్టేడియం వద్ద వున్న బిసి బాలికల కళాశాల వసతి గృహానికి శుక్రవారం కావలి ఉషా నర్సింగ్ హోమ్ వైద్యులు, సంయుక్త సేవా సంస్థ సభ్యులు డాక్టర్ బి.సతీష్, డాక్టర్ పి.ఉషారాణి దంపతుల సహకారంతో సంయుక్త సేవా సంస్థ ద్వారా వాటర్‌ట్యాంక్ వితరణ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు బి.సతీష్ పి.ఉషారాణిలు మాట్లాడుతూ బిసి బాలికల కళాశాల వసతి గృహానికి వాటర్ ట్యాంక్ అవసరమై వుందని సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు ఎక్కువ సమయం చదుకునేందుకు సమయం కేటాయించాలని సెల్‌ఫోన్లకు దూరంగా వుండాలన్నారు. సమయాన్ని వృధా చేయకూడన్నారు. తాము చదువుకునే రోజుల్లో రోజుకు 16 గంటలు చదువుకు, 4 గంటలు నిద్రకు, మిగిలిన నాలుగు గంటలు తిండికి, కాలకృత్యాలకు వినియోగించే వారమని తెలిపారు. అంత కష్టపడి చదువుకోవడం వల్లనే ఈ రోజు మేము సంతోషంగా వున్నామని తెలిపారు. వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసిన డాక్టర్ బి.సతీష్, పి.ఉషారాణి దంపతులకు హాస్టల్ వార్డెన్ విజయలక్ష్మి, వార్డెన్లు ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంయుక్త సేవా సంస్థ సభ్యులు యం.వి.యన్.ప్రసాదరావు, షేక్ ఖాదర్‌బాషా, వ్యవస్థాపక అధ్యక్షులు సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## అండర్-17 రాష్ట్రస్థాయి పోటీలకు జేబీఆర్ విద్యార్థులు



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన ఎస్కే షారుఖ్ అహ్మద్, పి. సాత్విక్‌లు ఇరువురు రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం వారిని పాఠశాల ప్రాధానో పాధ్యాయుడు పి. శ్రీహరి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెనాలిలో నవంబర్ 2,3,4వ తేదీల్లో జరగనున్న అండర్-17 రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు తమ పాఠశాల విద్యార్థులు ఇరువురు ఎంపికై తమ పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారన్నారు. ఇందుకు కృషి చేస్తున్న పాఠశాల పీఈటీ సాయితేజాను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## పతకాలు సాధించిన బాలికోన్నత పాఠశాల విద్యార్థినులు



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** విజయవాడలోని కృష్ణలంకలో ఇట ీవల జరిగిన రాష్ట్రస్థాయి అండం -19 వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో కోవూరు లోని పచ్చి పాల రామనాథమ్మ బాలికో న్నత పాఠశాల విద్యార్థినులు అత్యంత ప్రతిభ కనబరిచి 6 పతకాలు సాధించి పాఠశాల పేరు ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక, పీఈటీ వెంకట సుబ్బమ్మ ఇచ్చిన ప్రోత్సాహంతో గత సంవత్సరం జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో తొలిసారిగా 12 పతకాలు సాధించి పాఠశాల పేరుప్రతిష్టలను మరింత ఇనుమడింపజేశారు. ప్రస్తుతం జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో కూడా పి. కీర్తన, ఏ. జగతి సింగ్, జి. విజయలక్ష్మి , కె. అమూల్యలు సిల్వర్ మెడల్‌లు, బి. ప్రవల్లిక, వి. సుచరితలు బ్రాంజ్ మెడల్‌లు సాధించారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

## డాక్టర్ విజేత సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకం



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిం చి స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన డాక్టర్ విజేత సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని డీసీహెచ్‌వో డాక్టర్ రమేష్‌నాథ్ అన్నారు. కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం సూపరింటెండెంట్ డాక్టర్ విజేత స్వచ్ఛద పదవీ విరమణ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖలో గత 24 సంవత్సరాలుగా డాక్టర్ విజేత చేసిన సేవలు ఎనలేనివన్నారు. కోవూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్ట్‌గా ఆమె చేసిన సేవలు గుర్తుండిపోతాయన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్య శాఖలో ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు తీసుకోవడమే కాకుండా సామాజిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్యులు , ఆరోగ్య సిబ్బందితో సమన్వయం చేసుకుని కోవూరు సీహెచ్‌సీని గత రెండు సంవత్సరాలుగా ముందంజలో ఉండేలా దృష్టి పెట్టారన్నారు. అటువంటి ఉన్నత సేవలు అందించిన డాక్టర్ విజేత స్వచ్ఛందంగా పదవీ విరమణ చేయడం తమకెంతో బాధ కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సీనియర్ వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ ్ాక్టర్ వి. జ్యోతిప్రభ, హెడ్ నర్సు ప్రసూనలత, ఫార్మాసిస్ట్ నరసింహులు, హెడ్ నర్సులు, సీనియర్ డాక్టర్లు .. డాక్టర్ విజేత చేసిన సేవలను గురించి ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో విజేత దంపతులకు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజేత కుటుంబ సభ్యులు, సీనియర్ వైద్యులు డాక్టర్ సలావుద్దీన్, డాక్టర్ కేవీ వంశీకృష్ణ, మహమ్మద్ మొయిద్దీన్, , డాక్టర్ ఎస్కే కౌశిక, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ



**డాక్యుమెంటు పోయినది**

వేలమూరి వెంకటకృష్ణారెడ్డి తండ్రి నారపరెడ్డి స్థలంకు సంబంధించిన కావలి సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో డాక్యుమెంటు నెం: 731/1996 గా రిజిస్టారు కాబడిన ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ జలదంకి నుండి కావలికి బైక్ పై తేది:15.10.2024న వెళుచుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల క్రింది సెల్ నెంబరుకు తెలియజేయగలరు. సెల్: 70936 30358

**అనంతసాగరం, నవంబర్1ప్రభాతవార్త:** మండలంలోనిఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ సంచాలకులు నందం శ్రీనివా సులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా మండలంలోని ఎరువుల దుకాణాల్లో రిజిస్టర్లను పరిశీలించారు. రెండు దుకాణాలకు సుమారు 96,180రూపాయల విలువైన ఎరువులు, 16,420రూపాయల విలువైన పురుగు మందులు అమ్మకాలను నిలుపుదలకు ఆదేశాలిచ్చారు. డీలర్లు ఖచ్చితంగా జిఎస్‌టి బిల్లులు రైతులకు ఇవ్వాలని, స్టార్ రిపోర్ట్, గ్రౌండ్ బ్యాలెన్స్ సమం అవ్వాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇంటి గృహిణిలకు వరం ఉచిత గ్యాస్ సిలిడర్ పథకం; కంభం విజయరామిరెడ్డి



**కలిగిరి, నవంబర్01, ప్రభాతవార్త;** పేదింటి గృహిణి ఆనందంగా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఉదయగిరి మాజీ యంఎల్‌ఏ కంభం విజయరామిరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయగిరి నియోజ కవర్గ పరిదిలోని కలిగిరి మండలంలో ఉచిత గ్యాస్ సిలిడర్ల(దీపం2) పథకాన్ని కంభం చేతుల మీదుగా ప్రారంభించారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మహిలలు అన్ని రంగాలలో ముందుండానే లక్ష్యంతో ఆనాడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అన్నింటిలోనూ మహిళలకు సమానవాటా ఉండాలని ప్రారంబించారని దానిని తరువాత తరం వచ్చిన మంత్రి చంద్రబాబునాయుడు ముహిళలకోసం దీపం పథకం, పొదుపుపథకం ద్వారా మహిళల్లో చైతన్యం నింపారన్నారు. దాన్ని చూసిన మనప్రదాని నరేంద్రమోడీ ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఇప్పుడు మరలా మహిలల బాగుకోసం బాబు సూఫర్ 6పథకాలలో బాగంగా నెలకు రు. 4వేలు పంచన్, ఉచితంగా ఇసుక, ఇప్పుడు దీపం2ద్వారా సంవత్సరానికి ప్రతి గృహిణికి సంవత్సరానికి మూడు ఉచిత సిలిడర్ల పంపిణీ చేపట్టారన్నారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలో చంద్రబాబు ప్రారంభించగా ఇక్కడ యంఎల్‌ఏ కాకర్ల సురేష్ ప్రారంబించ వలసి ఉందన్నారు. అయినే ఆయన లోకేష్ బాబుగారితో అమెరికాలో ఉన్నందున యంఎల్‌ఏ సూచనల మేరకు నియోజకవర్గ స్థాయిలో ఉచిత గ్యాస్ పథకాన్ని కలిగిరిలో ప్రారంబించడమైందన్నారు. మాజీ జడ్పీ చైర్మన్ చెంచల్‌బాబు యాదవ్ మాట్లాడుతూ సూఫర్6 పథకాలు అమలు చేయడంలోఅక్కడ చంద్రబాబుక ష్టపడుతుంటే ఇక్కడ యంఎల్‌ఏ సురేష్ మరింతగా కష్టపడుతున్నారన్నారు. ఉదయగిరి అబివృద్దికోసం మన ఎంఎల్‌ఏ అధికంగా నిదులు తెచ్చి అబివృద్ధి చేస్తున్నారన్నారు. అందులో బాగంగానే నియోజకవర్గంలో యన్నార్‌ఇజియస్ య పథకం ద్వారా గ్రామాలకు సిమెంటు రోడ్లు వేయిస్తున్నారన్నారు. కలిగిరి మండలాధ్యక్షురాలు మెట్టుకూరు శిరీషారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకోసం తీసుకువచ్చిన ఉచిత గ్యాస్ పథకం ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు ప్రతి మహిళా దీన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొదటివిడత ఉచిత గ్యాస్ పథకం స్కీం మార్చివరకూ ఉంటుందని ఎవ్వరూ తొందర పడాల్సిన పనిలేదన్నారు. మార్చివరకూ మొదటి సిలిండర్‌కోసం బుకింగ్ చేసుకోవచ్చున్నారు. అయితో బుకింగ్‌కోసం రేషన్, ఆదార్, బ్యాంక్ అకౌంటు తీసుకొని గ్యాస్ ఏజన్సీ దగ్గరకువెళ్తే ఉచిత గ్యాస్ బుకింగ్ చేస్తారన్నారు. అయితే గ్యాస్ డబ్బులు చెల్లించాలని మీరుకట్టిన డబ్బులుతిరిగి ప్రభుత్వం మీఅకౌంట్లో వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బిజ్జంక్రిష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులువంటేరు జైచెంద్రారెడ్డి ,బొల్లినేని రామారావు, పొలిటికల్ మేనేజర్ చైతన్య ,చీమల తాతయ్య, కొండపల్లి వెంకట్రావు, చితంరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, మండల జనసేన అద్యక్షులు బండారు లక్ష్మీనా ్నరాయణ, బిజెపినాయకులు కదిరి రంగారావు, నందనవనం ప్రభాకర్‌రావు, తాసిల్దారు చొప్పా రవీ ంద్రబాబు, యంపిడిఓప్రత్యూష, ఎపియం సుజాత వై. సతీష్‌బాబు 8మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాయకుల చేతులమీదుగా పించన్ల పంపిణీ కార్యక్రమం



**కలిగిరి, నవంబర్01 ప్రభాతవార్త;** సామాజిక పించన్ల పంపిణీ కార్యక్రమంలో బాగంగా శుక్రవారం తెలగుదే శం నాయకులు పించన్‌దారులకు పించన్ పంపిణీ కార్యక్రమం చేశారు. ప్రభుత్వం దీపావళి కానుకగా నవంబర్ 1న దీపం2 పథకాన్ని లాంచనంగా ప్రానరంబించడం జరిగింది. ఉదయగిరి యంఎల్‌ఏ కాకర్ల సురేష్ ఆదేశాలమేరకు నియోజకవ ర్గంపరి దిలోని 8మండలాలకు సంభందించి మండల కేంద్రమైన కలిగిరిలోఈ పథకాన్ని ప్రారంబించడం జరిగి ంది. కార్యక్రమ అనంతరం నాయకులచేత అధికారులు సామాజి క పించన్ల కార్యక్రమం చేయించారు. ముందుగా ఉదయగిరి మాజీ యంఎల్‌ఏ కంభం విజయ రామిరెడ్డి చేతులమీదుగా, కలిగిరి యంపిపి మెట్టుకూరు శిరీషారెడ్డి తదితరులు లబ్దిదారులకుపించన్ల కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమంలో నాయకులు, అదికారులు, కార్యక్రర్తలు లబ్దిదారులు పాల్గొన్నారు.

## పింఛన్‌లు పంపిణీ చేసిన డీఆర్‌డీఏ పీడీ



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** కోవూరు మండలం పెల్లకూరు కాలనీ ప్రాంతంలో శుక్రవారం పింఛన్లు పంపిణీ కార్యక్రమాన్ని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజా కుమారి ఆకస్మికంగా పరిశీలి ంచారు. ఈ సందర్భంగా ఆమె లబ్దిదారులతో మాట్లాడి పింఛన్ల పంపిణీ ఏ విధంగా జరుగు తుందో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పలువురు మహిళలకు పింఛన్లు పంపిణీ చేసి వారితో ఆప్యాయంగా మాట్లాడారు. ఈ కార్య క్రమ ంలో కోవూరు ఎంపీడీవో శ్రీహరిరెడ్డి, ఏపీఎం సుబ్బరాజు, సీసీలు చైతన్య, రాము, సచివాలయ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

## హత్య కేసులో ప్రధాన నిందితుడి అరెస్టు

**నెల్లూరు క్రైం, నవంబర్ 1, ప్రభాతవార్త :** ఇటీవల స్థానిక ఏసీ సుబ్బారెడ్డి కూరగాయలు మార్కెట్ వద్ద జరిగిన అశోక్ అనే వ్యక్తి హత్య కేసులో ప్రధాన నిందితుడైన బాబును శుక్రవారం చిన్న బజారు సిఐ సిహెచ్ కోటేశ్వర రావు అరెస్టు చేశారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్‌కు ఆదేశించారు.

## బస్సు దగ్ధం కేసులో నిందితుడు అరెస్టు

**నెల్లూరు క్రైం, నవంబర్ 1, ప్రభాతవార్త:** రెండు రోజుల కిందట నగరంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఒ ట్రావెల్ బస్సును దగ్ధం చేసిన కేసులో నిందితుడైన వెంకటేశ్వరపురంకు చెందిన గౌస్ భాషాను సంత పేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. నగరానికి చెందిన శ్రీనివాసులు రెడ్డి, కామాక్షి ట్రావెల్స్ పేరుతో ట్రావెల్ బస్సును నడుపుతుంటారు. తన వద్ద పనిచేస్తున్న గౌస్ భాషాను ప్రవర్తన సరిగా లేని కారణంగా ఇటీవల విధుల నుండి శ్రీనివాసుల రెడ్డి తప్పించాడు. దీంతో తన యజమాని పై కక్ష పెంచుకున్న గౌస్ భాషా అక్టోబర్ 30న రైల్వే స్టేషన్ దారిలో పార్కింగ్ చేసి ఉన్న ట్రావెల్ బస్సును, అదే రోజు వేదయపాలెం వద్ద శ్రీనివాస్ రెడ్డికి చెందిన కారును దగ్ధం చేశాడు. ఈక్రమంలో గౌస్ భాషను అదుపులోకి తీసుకున్న సంతపేట పోలీసులు న్యాయమూర్తి ఎదుట హాజరుపరచగా రిమాండ్‌కు ఆదేశించారు.

## టీటీడీ బోర్డు మెంబరుగా నియమితులైన జంగా కృష్ణమూర్తిని కలిసిన మిరియం



**ఉలవపాడు, నవంబర్ 1, ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన జంగా కృష్ణమూర్తిని గుంటూ రులో వారి స్వగృహం నందు కలిసి శుభాకా ంక్షలు తెలియజేసిన 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్, కరేడు మాజీ ఎంపీటీసీ సభ్యుడు మిరియం శ్రీనివాసులు. ఈ సందర్భంగా జంగా కృష్ణమూర్తితో శ్రీని వాసులు మాట్లాడుతూ తిరుమల శ్రీ వెంక టేశ్వరస్వామి వారి ప్రతిష్ఠను కాపాడాలని గతంలో లడ్డు ప్రసాదం తయారీలో అనుమానాలు లేకుండా పోవాలంటే బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ సూచించిన విధంగా దేవస్థానం వారు స్వయంగా డైరీని ఏర్పాటు చేసి భక్తులకు అనుమానాలు లేకుండా చేయాలని శ్రీనివాసులు కృష్ణమూర్తితో అన్నారు. టీటీడీ బోర్డు సభ్యుల సమావేశంలో గతంలో రామచంద్ర యాదవ్ సూచించిన విధంగా 1000 ఆవులను ఇస్తానని మరో లక్ష ఆవులను సమకూరుస్తానని ప్రకటనపై టీటీడీ బోర్డు సభ్యుల సమావేశంలో చర్చను తీసుకురావాలని శ్రీనివాసులు జంగా కృష్ణమూర్తికి విజ్ఞప్తి చేశారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి అభినందనలు తెలిపిన బుచ్చి నేతలు



**బుచ్చి నవంబర్ 1 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి తిరుమల తిరుపతి దేవస్దానం పాలక మండలి సభ్యురాలుగా నియామకమైన నేపద్యంలో జిల్లా రైతు సంఘం అద్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, నెల్లూరు దయాకర్‌రెడ్డి, బిసి నాయకులు బండ్ల కొండయ్య, సోము రామచంద్రారెడ్డి పలువురునాయకులు ఆమెకు పుష్ప గుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ప్రశాంతిరెడ్డికి టిటిడి పాలక మండలిలలో సభ్యురాలుగారావడం కోవూరు నియోజకర్గానికి కూడా ఒక గుర్తింపు వచ్చిందని వారు ప్రశంసించారు. భవిష్య త్తులకో కోవూరు నియోజకర్గం అభివృద్దిలో అగ్రగామి కానుందని వారు కొనియాడారు.

## ఎంపి వేమిరెడ్డి దంపతులను కలిసిన సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**ముత్తుకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త** నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులకు సర్వేపల్లి టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యురాలిగా నియమితులైన ప్రశాంతి రెడ్డితో పాటు పార్లమెంటులో పబ్లిక్ అండర్ టేకింగ్ కమిటీ,ఫైనాన్స్ కమిటీ,కన్సల్టేటివ్ కమిటీ ఫర్ ఎక్స్‌టర్నల్ ఎఫైర్స్ సభ్యులుగా నియమితులైన ప్రభాకర్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ సైన్స్ కాంగ్రెస్‌లో ఆధానీ వరల్డ్ స్కూల్‌కి రెండవ స్థానం



**ముత్తుకూరు, నవంబర్ 1, ప్రభాతవార్త** కలాం ఫౌండేషన్ నిర్వహించిన జాతీయ సైన్స్ కాంగ్రెస్ పోటీలలో అదానీ వరల్డ్ స్కూల్ రెండవ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ సిరియాల శుక్రవారం తెలియజేశారు. 6వ తరగతి నుంచి 8వ తరగతులకు వర్కింగ్ మోడల్ కేటగిరిలో పాఠశాలకు చెందిన రుషాన్, మోహినేష్, జతిన్‌లు రెండవ స్థానాన్ని సొంతం చేసుకున్నారు. ఈ జాతీయ స్థాయి పోటీలలో వంద పాఠశాలలు పోటీ పడగా అందులో ఆదాని వరల్డ్ స్కూల్ విద్యార్థులు అర్థినో, ఆల్ట్రా సోనిక్ సెన్సార్‌ని ఉపయోగించి తయారు చేసిన స్మార్ట్ బ్లైండ్ స్టిక్ అద్భుతమైన పనితీరుని మెచ్చుకున్నారు. దీనికి వమెంటర్‌గా నిర్వహించిన సైన్స్ ఉపాధ్యాయులు అభిషేక్‌కి అభినందనలు తెలియజేశారు. వినూత్నమైన స్మార్ట్ బ్లైండ్ స్టిక్ వాస్తవ - ప్రపంచ ప్రభావంతో పరిష్కారాలను రూపొందించడంలో మీ నిబద్ధతను ప్రదర్శిస్తుందన్నారు. వారి సంకల్పం, ఉత్సాహానికి సాక్ష్యమివ్వడానికి ఇది స్ఫూర్తిదాయకంగా ఉందని చెప్పారు. జాతీయ స్థాయిలో రెండవ స్థానం పొందడం చాలా సంతోషంగా ఉందని పిల్లల యొక్క కృషితో, తల్లిదండ్రుల సహకారంతో భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధిస్తానని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ చేయించుకోవాలి: ఎమ్మెల్యే



**విడవలూరు, నవంబర్ 1, ప్రభాతవార్త** మండల కేంద్రం ప్రభుత్వ వైద్య శాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ కార్యక్రమంలో భాగంగా కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలో విపిఆర్ ఫౌండే షన్ ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ ఉచిత కార్యక్రమాన్ని నాలుగు మండలాలు పూర్తి చేసుకుని విడవలూరుకు రావడం జరిగింది. ప్రతి ఒక్కరూ ఈ స్క్రీనింగ్ టెస్ట్‌లను చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా డాక్టర్లు తిరుపతి నుండి కుటుంబ సభ్యులను పక్కన పెట్టి ప్రజలకు సేవలు అందించడం కోసం సుమారు రెండు నెలల నుండి క్యాన్సర్ కార్యక్రమంలో ఉన్నారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, సత్యవోలు సత్యం రెడ్డి, మాతూరు శ్రీనివాసులురెడ్డి,ఆవుల వాసు,బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విడవలూరు తహశీల్దార్‌గా స్ఫూర్తి రెడ్డి



**విడవలూరు, నవంబర్ 1, ప్రభాతవార్త** విడవలూరు తహశీల్దార్ చంద్రశేఖర్ సెలవు పై వెళ్ళగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన స్థానంలో కొడవలూరు తహశీల్దార్ స్ఫూర్తిరెడ్డిని ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించినట్లు ఆమె తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తామని ఆమె తెలిపారు.

## చెంగాళమ్మ అమ్మవారికి మొక్కు చెల్లించిన విపిఆర్ దంపతులు



**నెల్లూరు రూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ చెంగాలమ్మ తల్లి వేమిరెడ్డి దంపతులు 300 టెంకాయల సమర్పించి ముక్కు తీర్చుకున్నారు.వారికి సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయమ్మ ఘనంగా స్వాగతం పలికారు. దీపావళి పర్వదినం, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి టిటిడి పాలక మండలి సభ్యురాలిగా నియమితులైన నేపథ్యంలో వేమిరెడ్డి దంపతులు సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయమ్మ దంపతుల ఆధ్వర్యంలో స్థానిక టిడిపి నాయకులు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికు ఘన స్వాగతం పలికారు. చెంగాళమ్మ అమ్మవారికి పూలు, పండ్లు సమర్పించి ప్రత్యేక పూజలు చేసిన వేమిరెడ్డి దంపతులు వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో వేమిరెడ్డి దంపతులు చెంగాళమ్మ అమ్మవారికి 300 టెంకాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్ర మంలో నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, సూళ్లూరుపేట టిడిపి పట్టణఅధ్యక్షులు ఆకుతోట రమేష్,నెలవల పార్థసారధి, తిరుపతి జిల్లా టిడిపి కార్యదర్శి కెజి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదవారిని ఆదుకోవడమే ముఖ్యమంత్రి ధ్యేయం : ఎమ్మెల్యే



**విడవలూరు, నవంబర్ 1, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేదవారి కోసం పెన్షన్లు పెంపొందించి ఇప్పటికి ఐదు నెలలు అవుతున్నదని అరుహులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు క్రమం తప్పకుండా అందించడం జరుగుతుందని కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వెల్ల డించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో చెప్పిన విధంగా ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్లు సంబంధిత అధికారుల ద్వారా పంపిణీ చేస్తున్నామన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అంతకుముందు చౌకచర్ల పంచాయితీ తుమ్మగుంట గ్రామంలో వృద్ధులకు, వికలాంగులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు అడపాల శ్రీధర్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఆవుల వాసు, శ్రీహరికోట గోపి, సమాధి శ్రీనివాసులు, దూది విజయ రాఘవన్, సత్తివోలు సత్యం రెడ్డి, పాశం శ్రీహరిరెడ్డి, చెముకుల శ్రీనివాసులు, దిలీప్ కుమార్, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఇమామ్ భాష, సున్నం పాపారావు, మేనంగారి తాతారావు, మోర్ల శివప్రసాద్ గౌడ్, చిన్న బాబు, తుళ్లూరు మాధవ్, కామేశ్వరమ్మ, భవాని తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో భక్తులకు తగిన ఏర్పాట్లు చేస్తాం - చైర్మన్



**విడవలూరు, నవంబర్ 1, ప్రభాతవార్త** మండలం చౌకచర్ల పంచాయితీ తుమ్మగుంట గ్రామంలో వెలసి ఉన్న శ్రీ గురునాథ అయ్యప్ప స్వామికి కార్తీక మాసం సందర్భంగా తగిన ఏర్పాట్లు చేస్తామని అప్పధ్బంధు చైర్మన్ ఎర్రంరెడ్డి సుధాకర్ రెడ్డి వెల్లడించారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో అయ్యప్ప భక్తులకు ఆలయ ఆవరణంలో మౌలిక సదుపాయాలు, మాలాధారణం ధరించే భక్తులకు వివిధ పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అలాగే ఆంజనేయ స్వామికి విశేష పూజ, జ్యోతి హారతి, అన్నదాన కార్యక్రమాలతో పాటు నైవేద్యాలు అందించడం జరుగుతుందన్నారు. గ్రామ సర్పంచ్ వినోద్ కుమార్, కొమ్మిరెడ్డి కోటయ్య, మాజీ సర్పంచ్ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## యల్లాయపాలెంలో గ్రామ సభ

**కొడవలూరు (విడవలూరు), నవంబర్ 1, ప్రభాతవార్త** మండలం యల్లాయపాలెం గ్రామ పంచాయితీలో రైతుల భూములకు సంబంధించి రీ సర్వే గ్రామ సభ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తహశీల్దార్ స్ఫూర్తి రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రీ సర్వేలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలి ప్రతి ఒక్కరు గ్రామ సభకు హాజరై సమస్యలను పరిష్కారం చేసుకోవాలని తెలిపారు.

## దారకానిపాడు ప్రాథమికోన్నత పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ



**గుడ్లూరు, నవంబర్ 1, ప్రభాతవార్త** గుడ్లూరు మండల పరిధిలోని దారకానిపాడు గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలను శుక్రవారం గుడ్లూరు మండల వైద్యాధికారి ఎం.గోవర్ధన్ సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన పాఠశాలలో చదువుతున్న 7 వ తరగతి విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు. ఎంఈఓ అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు చురుగ్గా ఖచ్చితమైన సమాధానాలు చెప్పడం జరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల విద్యార్థులకు ఐఎఫ్‌పీ ద్వారా పాఠ్యాంశాలను బోధిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఐ.జ్యోతి వివరణ ఇవ్వడం జరిగిందని ఎంఈఓ ఎంఈఓ గోవర్ధన్ తెలియజేశారు.

## టిటిడి చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాదాసు



**కలువాయి నవంబర్ 1 ప్రభాతవార్త** తిరుమల తిరుపతి దేవస్దానంనకు నూతన చైర్మన్‌గా ఎంపికైన టి.వి 5 న్యూస్ చానల్ చైర్మన్ బి.వి నాయుడ్ని గురువారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మాజీ ఎంఎల్‌సి మాదాసుగంగాధరం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు .ఈ సందర్భంగా ఆయనకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.కలియుగదైవం శ్రీవెంక టేశ్వరస్వామి ఆశీస్సులుఎల్లవేళలా ఉండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షిం చారు.

## రామాలయంలో ఆకాశదీపం ఏర్పాటు



**కోవూరు నవంబర్ 1 ప్రభాతవార్త** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి యున్న శ్రీకోదండరామస్వామి దేవస్దానంలో శుక్రవారం రాత్రి కార్తిక మాస పాడ్యమి పర్వ దినాన్ని పురస్కరిం చుకొని ఆలయ ప్రధానర్చకులు శ్రీకాంత్‌చార్యులు ఆకాశదీపం ఏర్పాటు చేశారు. ఆలయంలో మహిళల ఆధ్వ ర్యంలోప్రత్యేకపూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్యేని సత్కరించిన టిడిపి నేత ఖాజామస్తాన్



**కావలి రూరల్, నవంబరు 1 ప్రభాతవార్త** కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డిని కలిగిరి మండలం ఎరుకులరెడ్డిపాళెం తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ ఖాజా మస్తాన్, నూర్జహాన్ దంపతులు కావలి టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి దుశ్శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఖాజామస్తాన్ మాట్లాడుతూ మాకు ఎంతో సన్నిహితంగా వుండే కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి ఎమ్మెల్యేగా అఖండ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు. మా మనుమడు అజలాల్ పుట్టిన రోజు వేడుకలు ఈ నెల 9వ తేది జరుకుంటున్న శుభసందర్భంగా ఎమ్మెల్యే దగుమాటి ఆశీస్సులు మా మనుమడికి వుండాలని ఆయనను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిత్తాబత్తిన మస్తాన్‌రెడ్డి, ఎరుకుల రెడ్డిపాళెం టిడిపి నాయ కులు షేక్ ఖాజార హంతుల్లా, షేక్ నాయబ్ రసూల్, షేక్ నసరుద్దీన్, సంజీవ్, షేక్ ఖాసింబీ, సర్పంచ్ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీల అమలులో మరో ముందడుగు




**ఆత్మకూరు, నవంబర్1ప్రభాతవార్త:** ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని రాష్ట్ర దేవాదాయ , ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆత్మకూరు పట్టణంలోని అంబేద్కర్ నగర్‌లో పండుగ వాతావరణంలో దీపం-2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకాని న్ని మంత్రి ప్రారంభించారు. ఇంటింటికి వెళ్ళి మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఆయన ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి అమలు చేశారని మహిళలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ సూపర్‌సిక్స్ హామీల అమలులో భాగంగా మరో అడుగు ముందుకు వేసి మహిళలకు ప్రతి ఏడాది ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిచనున్నట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం మిగిల్చిన 11లక్షల కోట్ల అప్పుల భారాన్ని మోస్తూ కోట్లాది రూపాయల ఖర్చుతో ఉచిత సిలిండర్ల పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా దీపం-1 పథకాన్ని ప్రవేశపెట్టి మహిళలకు ఉచితంగా గ్యాస్ స్టవ్‌లు, సిలిండర్లు అందించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు మళ్ళీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేయడం పట్ల రాష్ట్రంలోని మహిళలందరి తరపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. నాలుగు నెలలకు ఒక సిలిండర్ వంతున ప్రతి సంవత్సరం మూడు సిలిండర్లు ప్రభుత్వం ఉచితంగా అందిస్తామని, సిలిండర్ బుక్ చేసుకున్న 48గంటల్లో వినియోగ దారులు చెల్లించిన డబ్బులు మొత్తం వారి ఖాతాల్లో జమ చేస్తామని మంత్రి తెలిపారు. ఆత్మకూరు పట్టణంలో 23,313, జిల్లాలో 4,06,552మంది వినియోగదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రి ఆనం పేర్కొనానఉ. కోట్లాది రూపాయల ఖర్చును భరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకొని ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వానికి తమ ఆశీస్సులు అందించాలని మంత్రి కోరారు.తొలుత గ్యాస్ సిలిండర్ల ఆటోను మంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఆర్‌డిఒ పావని, మున్సిపల్ కమీషనర్ గంగాప్రసాద్, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, ఎంపిపి వేణుగోపాల్‌రెడ్డి, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి అభినందనలు



**వింజమూరు,నవంబర్1ప్రభాతవార్త:** కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి వింజమూరు సొసైటీ మాజీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ నెల్లూరులో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. తిరుమల-తిరుపతి బోర్డు సభ్యురాలిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నియామకం పట్ల జూపల్లి రాజారావ్ స్థానిక టిడిపి నేతలతో కలసి నెల్లూరు లోని ప్రశాంతిరెడ్డి నివాసానికి శుక్రవారం వెళ్ళి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. గతంలో తిరుమల-తిరుపతి దేవస్థానం ఢిల్లీ స్థానిక సలహామండలి చైర్‌పర్సన్‌గా విశేష సేవలందించిన ప్రశాంతిరెడ్డి ప్రస్తుతం టిటిడి బోర్డు మెంబర్‌గా ఎంపిక కావడం నెల్లూరుజిల్లా ప్రజల అదృష్టంగా భావించాలని జూపల్లి పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఆమె అహర్నిశలు కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక చింతన కలిగిన వేమిరెడ్డి కుటుంబ సభ్యులు నెల్లూరులో వెంకటేశ్వరస్వామి వైభవోత్సవాలు రెండు పర్యాయాలు అంగరంగ వైభవంగా నిర్వహించి వారి దైవభక్తిని చాటుకున్నా రన్నారు. జిల్లాలో అనేక ప్రాంతాల దేవాలయాల పునఃప్రతిష్టతోపాటు ఆలయ నిర్మాణాలకు విరివిగా దానధర్మాలు చేశారన్నారు. శ్రీశైలం మల్లిఖార్జునస్వామికి స్వర్ణరథం అందించారన్నారు. అలాంటి గొప్ప మనసున్న ప్రశాంతిరెడ్డి కి కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి బోర్డు సభ్యురాలిగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో చేబ్రోలు వసంతరావ్, ముంతా శ్రీనివాసులు, అల్లూరు వాణి, భోజనపు ఆనంద్,గోస్ మహేష్, నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడే బ్రాహ్మణపల్లిలో గౌతంరెడ్డి జయంతి వేడుకలు



**మర్రిపాడు,నవంబర్1ప్రభాతవార్త:** మండలంలోని బ్రాహ్మణపల్లిలో శనివారం దివంగత నేత , మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరుగుతాయని వైసిపి మండల కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. నెల్లూరు మాజీ పార్లమెంట్ సభ్యులు, ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి, మేకపాటి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా జరుగుతాయన్నారు. ఈకార్యక్రమంలో మండలంలోని వైసిపి ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ విభాగాల నాయకులు , వైసిపి శ్రేణులు , గౌతంరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వారు కోరారు.

## భక్తికి నిర్వచనం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి నవంబర్ 1 ప్రభాతవార్త** కోవూరు శాసనసభ్యురాలు వేమి రెడ్డి ప్రశాంతి రెడ్డి భక్తికి నిర్వచనం అని తెలుగు దేశం పార్టీ సీనియర్‌నాయకులు వింజం రామానాయుడు ప్రశంసించారు. టిటిడి పాలక మండలి సభ్యురాలుగా ఆమె నియామకం కావడం అభినందనీ యమని అన్నారు. ఆమె నిరంతరం భక్తితో పూజలు చేయడం, ఆలయాలకు విరాళాలు ఇవ్వడం ఆమె భక్తి నిర్వచనం అని అన్నారు. జొన్నవాడ దేవస్దానంలో కూడా లక్షల రూపాయాలు వెచ్చించి ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అలాగే చెంగళమ్మ సన్నిధిలో పెద్ద ఎత్తున విరాళాలు అందజేశారు. ఇలా ప్రతి దేవాలయంలో ఎంతో భక్తి భవనంతో భగవంతుడి సేవ అంకితమయ్యే ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని టిటిడి సభ్యురాలుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంపిక చేయడం హర్షనీయమని అన్నారు.ఈ సందర్భంగా ఆమెకు పూల బొక్కే ఇచ్చి అభినందనలు తెలిపారు.

## అమరజీవి త్యాగాన్ని స్మరించుకుద్దాం కమీషనర్



**బుచ్చి నవంబర్1 ప్రభాతవార్త** బుచ్చి నగర పంచాయితీ కార్యాలయంలో నగర కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి ఆద్వర్యంలో సిబ్బంది కార్మికులు ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అమరజీవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకున్నారు. తెలుగుబాష మాట్లాడే వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని 53 రోజులు పాటు ఆమరణ నిరాహారదీక్ష ప్రాణ త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమానికి వ్యూహాత్మక ప్రణాళికలు

### - దీపం పథకం మహిళలకు వరం

### - ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న సీఎం



**నెల్లూరు, నవంబర్ 1, ప్రభావార్త-వైద్యం** రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా వ్యూహాత్మకమైన ప్రణాళికలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందుకు సాగుతున్నాడని కూటమి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం నగరంలోని 9వ డివిజన్‌లో ఉచిత గ్యాస్ సలిండర్ల పంపిణీ పథకాన్ని మంత్రి ప్రారంభించాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ అర్హులైన వారందరికి లబ్ది చేకూరేలా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దీపం -2 పథకాన్ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో పరిపాలన ఎలా జరిగిందో ప్రజలందరికి తెలుసన్నారు. ప్రతినిత్యం రాష్ట్ర ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగించారని తెలిపారు. ఉదయం లేస్తే రాత్రి పడుకునే వరకు ఏ సమయంలో ఏం జరుగుతుందోనని అర్థం కాని పరిస్థితి ఉండేదన్నారు. అరెస్టు, జైల్లో పెట్టడమే పనిగా గత ప్రభుత్వ పాలన సాగిందని మంత్రి నారాయణ మండిపడ్డారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రజలంతా ప్రశాంతంగా ఉన్నారని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని మంత్రి తెలిపారు. అయితే గత ప్రభుత్వ పాలనలో జగన్ ఖాజానాను ఖాళీ చేయడంతో పాటు 10 లక్షల కోట్లు అప్పులే మిగిలాయని తెలిపారు. ఈ క్రమంలోనే సంక్షేమంతో పాటు రాష్ట్ర డెవలప్‌మెంట్ కోసం కృషి చేస్తున్నామని తెలిపారు. డవలప్‌మెంట్ లేకపోతే యువతకు భవిష్యత్ లేదన్నారు. ఇండస్ట్రీస్ వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని తెలిపారు. అదే విధంగా మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లను ఇస్తున్నామని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలను నెల్లూరు ప్రజల తరపున తెలియజేస్తున్నామన్నారు. దీపం 2.0 ద్వారా నెల్లూరు జిల్లాలో 4,06,552 మందికి లబ్ది చేకూరుతుందన్నారు. ఈ పథకం కింద ప్రతి నాలుగు నెలలకోసారి ఒక సిలిండర్ ఉచితంగా లబిస్తుందన్నారు. గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత మీరు డబ్బు కట్టి సిలిండర్ తీసుకున్న 24 నుంచి 48 గంటలలోపు తిరిగి నగదు పొందవచ్చని తెలిపారు. ఏడాదిలో మూడు దఫాలుగా ఉచిత గ్యాస్ సిలిండర్లను ఇవ్వడం జరుగుతుందన్నారు. త్వరలో ఉచిత బస్ ప్రయాణం కూడా కల్పిస్తామన్నారు. అదే విధంగా చదువుకునే ఎంత మంది పిల్లలు ఉంటే అంత మంతికి రూ.15 వేలు అందిస్తామని, రైతులు, మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అందివచ్చిన అన్నింటిని తాకట్టు పెట్టిన దౌర్భాగ్యపు పాలన జగన్ చేశారని దుయ్యబట్టారు. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తుందని తెలిపారు. అదే విధంగా నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలో అనూహ్యంగ 74 వేల మెజార్టీ ఇచ్చిన ప్రజల రుణం తీర్చుకునేలా పరిపాలన సాగిస్తానని మంత్రి తెలిపారు. ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి పథకాలను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా పార్కుల డవలప్‌మెంట్, నగరంలో పలు చోట్ల డ్రైన్లు, రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు. ఇందు కోసం విరివిగా నిధులను మంజూరు చేయిస్తున్నట్లు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆనంద్, మున్సిపల్ కమీషనర్ సూర్యతేజ, ఆర్డీఓ అనుష, డీఎస్ఓ వెంకటరమణ, సివిల్ సప్లై డైరక్టర్ పట్టాభిరామిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ అనురాధ, నారాయణ విద్యాసంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ముప్పాళ్ల విజేతరెడ్డి, నగర టీడీపీ అధ్యక్షులు మామిడాల మధు, టీబీపీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



**కోవూరు, నవంబర్ 1 ప్రభాతవార్త :** రాష్ట్ర అవతరణ కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరులో జరిగిన కార్యక్రమంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అటువంటి మహనీయుని నేటి యువత ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయాలకు ఆచరించవలసిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలానందబాబా, ఎంపీడీవో శ్రీహరి రెడ్డి, ఏపీఎం సుబ్బరాజు, ఎంపీపీ టి. పార్వతి, జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, వేగూరు సర్పంచ్ అమరావతి, పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, వెంకటరమణమ్మ, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, సునీల్‌రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ కొల్లారెడ్డి సుధాకర్‌రెడ్డి, గాదిరాజు అశోక్‌కుమార్, విన్నకోట రాధాకృష్ణ, సీహెచ్ పెంచలయ్య, టి. అశోక్‌రెడ్డి, సుబ్బనాయుడు, ఆదాల శివారెడ్డి, దాసరి మురళి, రవీంద్రరెడ్డి, బాల రవి, మాజీ ఎంపీపీ ఉమా, అత్తిపల్లి శివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, ఎం. సుధాకర్,శ్రీనివాసులు,హరి,జమీర్, జహంగీర్, ఎ జనసేన నాయకులు శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్, మున్వర్‌బాషా, బీజేపీ నాయకులు సుబ్బారావు, చక్రవర్తి, తదితరులు ఉన్నారు.

## జనసేన ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**నెల్లూరు,నవంబరు1 ప్రభాతవార్త-విద్య** జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదరి గునుకుల కిషోర్, నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులు స్దానిక ఆత్మకూరు బస్టాండు సెంటర్‌లోని పొట్టి శ్రీరాములువిగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలుగు మాట్లాడేవారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆకాంక్షించి ఆదిశగా అడుగులు వేసి చవరికి అశువులుబాసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఘనత పొట్టి శ్రీరాములుకే దక్కుతుందన్నారు. పదిమందికి మంచిచేసే విషయంలో మెండిగా వ్యవరించైనా సాధించేతీరును పొట్టి శ్రీరాములుపరిచయం చేశారన్నారు. స్వతంత్ర ఉద్యమంలో సైతం అనేకమారు జైలుకు వెల్లిన ఆయన ప్రముఖపాత్ర పోషించా రన్నారు. హరిజనులకు దేవాలయాల్లో ప్రవేశం,సత్యం, అహింస అనే మార్గాలతో గాంధీజీబాటలో పయనించి అనేక ఉద్యమాలు సాగించిందన్నారు. చిరవగా ప్రత్యేక రాష్ట్రంకోసం నిర్విరామ నిరాహారదీక్షలు చేసి అమరులైయ్యారని కొనియా డారు. అంతని మహనీయుల త్యాగఫలాలలను గుర్తుచేస్తుకుంటూ యువత వారి ఆశయసాధనకు కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయ కులు ప్రశాంత్‌గౌడ్, శనివారపు అజయ్‌బాబు, లాలూ, శశాంక్, వర్షన్ తదితరులు పాల్గొన్నారు.